: fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం

15-7-2023 శనివారం సంపుటి : 29 సం
చిక : 165, పేజీలు : 12 వెల : 6.50

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM




# జాబిలివైపు చంద్ర 'యానం'

- 16.6 నిముషాల్లోనే కక్ష్యలోకి
- 'బాహుబలి' రాకెట్ సాధించిన విజయం
- రోవర్ బయటకు వచ్చిన తర్వాత చంద్రునిపై పరిశోధనలు
- ప్రపంచానికి అద్భుతమైన సమాచారం అందించగలమని శాస్త్రజ్ఞుల అంచనా
- ఇస్రో శాస్త్రవేత్తలకు దేశ ప్రజలు జేజేలు
- ప్రధాని మోడీ, ప్రముఖుల అభినందనలు
- ఇది భారత్ సరికొత్త చరిత్ర: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి /శ్రీహరికోట**

అంతరిక్షంలో భారత కీర్తిపతాక మరోసారి రెపరెపలాడింది. 15 ఏళ్ల శాస్త్రవేత్తల కఠోర శ్రమ ఫలించే రోజు దగ్గరయింది. జాబిలమ్మపై పరిశోధనలు 'మీరే కాదు మేము కూడా చేయగలం' అంటూ మరోసారి అమెరికా, రష్యా, చైనాలకు భారత్ గట్టిగా సమాధానమిచ్చింది. ముఖ్యంగా మన అంతరిక్ష పరిశోధనలకు అడుగడుగునా అడ్డుతగులుతున్న కొన్ని అగ్రరాజ్యాలకు ధీటైన జవాబిచ్చింది. 2008లో మొదటి చంద్రయాన్-1 ప్రయోగం జరిగినప్పుడు చంద్రునిపై మన మూన్ ఇంపాక్ట్ ప్రోబ్ పడినప్పుడు భారత పతాకం విచ్చుకునేలా డిజైన్ చేయాలని అంతరిక్ష పితామహుడు అబ్దుల్‌కలామ్ సూచించారు. అది ముచ్చటగామూడోసారి

≫2



శుక్రవారం ప్యారిస్‌లో ప్రధాని మోడీని ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ ది లెజియన్ ఆఫ్ ఆనర్'తో సత్కరిస్తున్న దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్

# ప్రధాని మోడీకి ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం

**ప్యారిస్, జులై 14:** ప్రధాని మోడీకి ఫ్రాన్స్ ప్రభుత్వం ఆదేశ అత్యున్నత పురస్కారం ప్రధానం చేసింది. రెండురోజుల అధికార పర్యటనలో భాగంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ప్యారిస్‌లో అనేకకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం గ్రాండ్‌క్రాస్ ఆఫ్‌ది లెజియన్ ఆఫ్ ఆనర్ పురస్కారం ఆదేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ చేతులమీదుగా ప్రధానం చేసారు. ఇండో ఫ్రెంచ్ భాగస్వామ్యానికి నిదర్శనంగా ప్రధాని మోడీకి ఈ పురస్కారం ప్రధానం చేసినట్లు ఫ్రెంచ్ అధ్యక్ష కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అత్యున్నతస్థాయి దేశసేవలు అందించి నందుకుగాను ఈపురస్కారం ప్రధానం చేస్తారు. భారత్, ఫ్రాన్స్ మధ్య విభిన్నరంగాల్లో ఏర్పడిన మైత్రీబంధం, ఇరుదేశాల మధ్య

≫2

# తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలసాయం

## అధిక ఉత్పత్తికి నూతన యాజమాన్యపద్ధతులు

## కడప జిల్లా ఇ.కొత్తపల్లి పంచాయితీకి జాతీయ అవార్డు

## చిరుధాన్యాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం: సిఎం జగన్

**విజయవాడ.జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయం రంగంలో అత్యధిక ఉత్పత్తులు సాధన లక్ష్యంగా నూతన యాజమాన్య పద్ధతులు అమలు చేయాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలసాయం ఉండాల న్నారు. వ్యవసాయ. ఉద్యానశాఖలపై తన వ్యక్తిగత కార్యాలయంలో శుక్రవారం సీఎంజగన్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వందశాతం సూక్ష్మ సేద్యాన్ని అమలు చేస్తూ ఉత్తమ యాజమాన్య పద్ధతుల్లో అధిక దిగుబడులు సాధించి నందుకు వైఎస్సార్‌కడప జిల్లా ఇ.కొత్తపల్లి పంచాయితీకి కేంద్ర వ్యవసాయశాఖ అవార్డును ప్రకటించింది. ఆ అవార్డును సూక్ష్మనీటి పథకం పీవో సీబీ హరినాథ్‌రెడ్డి, వ్యవసాయశాఖాధికారులు సీఎం జగన్‌కు చూపించారు. వారిని సీఎం జగన్ అభి నందించారు. చిరుధాన్యాల సాగుకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ఇందు కోసం 19 జిల్లాల్లో 100 హెకార్టుల్లో మిల్లెట్(చిరుధాన్యాల) క్లస్టర్లు, మూడు ఆర్గానిక్ క్లస్టర్‌ను పెట్టినట్లు తెలిపారు. ఎగుమతి అవకాశం ఉన్న వరివంగడాల సాగును ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. 2022 ఖరీఫ్‌లో 2.74లక్షల హెక్టారుల్లో ఈ వరివంగడాల సాగుతో 6.29లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యిందన్నారు. రబీలో 3.79లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి ఉందని అధికారుల నివేదికల ద్వారా తెలుసుకున్న వివరాలను సీఎం జగన్ వెల్లడించారు. ఆర్బీకెల్లో కియోస్క్‌ల సేవలు పూర్తి స్థాయిలో రైతులకు అందాలని దీనిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలన్నారు. ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అనుసరించి వచ్చే నివేదికల ఆధారంగా జూన్‌లో ఖరీఫ్ సాగు విధానాలుండాలన్నారు. వ్యవసాయరంగానికి అధిక ప్రయోజనం కల్పిస్తామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ముందుగా జిల్లాకు ఒక్కటిగా రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక, గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎనిమిదిరకాల పంటను గుర్తించి, వాటి ప్రాసెసింగ్‌తో పాటు, వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ప్రాథమికస్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారుచేయాలన్నారు. టమోటో ఉత్పత్తులు

≫2



శుక్రవారం సూక్ష్మసేద్యంలో అవార్డు సాధించిన అధికారులను అభినందిస్తున్న సీఎం జగన్




గ్లోబల్ ఇ-కామర్స్‌ను శుక్రవారం విశాఖలో ప్రారంభిస్తున్న మంత్రి అమర్నాథ్

# వెయ్యి ఎకరాల్లో టాయ్ పార్క్

## టాయ్స్ ఎక్స్‌పోర్ట్‌హబ్‌గా ఎపి

## గ్లోబల్ ఇ-కామర్స్‌లో అడుగుపెట్టిన పల్స్‌ప్లష్

## లాంఛనంగా ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వెయ్యి ఎకరాల్లో టాయ్‌పార్క్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు వచ్చాయని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో సంప్రదించి త్వరలోనే దీనిపై ఒకనిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. గాజువాక గ్రీన్‌సిటీలో ఉన్న పల్ స్ప్లష్ బొమ్మల కంపెనీ డిస్నీ, వాల్మార్ట్, టెస్కో, హాస్బ్రో, స్పిన్ మాస్టర్ తదితర వ్యాపార సంస్థల ద్వారా న్యూయార్క్ ఫ్లోరిడా, శాన్ ఫ్రాన్సిస్కోతో పాటు యుఎస్‌లోని మరిన్ని నగరాలకు తమ బొమ్మలను ఎగుమతులు చేసేందుకు వీలుగా గ్లోబల్ ఈ-కామర్స్‌ను శుక్రవారం మంత్రి అమర్నాథ్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల తాను శ్రీసిటీలో పర్యటింఇనప్పుడు దేవంలో బొమ్మల మార్కెట్ ఉన్న ప్రాధాన్య ఏమిటో తెలిసిందని దేశవా వ్యప్తంగా ఏడాదికి ఏడునుంచి 8 ఆంధ్రప్రదేశ్ టాయ్స్ ఎక్స్‌ర్ట్ హాబ్‌గా మారనుందని ఆయన తెలిపారు. ఎపిలో టాయ్‌పార్క్ ఏర్పాటుచేయడం వలన 30 నుంచి 40 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయిలో బొమ్మల ఎగుమతికి తనకెంతో ఆనందంగా ఉందని అమర్నాథ్ చెప్పారు. ఈ సందర్భంగా పల్స్‌ప్లష్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రైవేట్‌లిమిటెడ్ సంస్థ ప్రెసిడెంట్ అజయ్‌సిన్హా మాట్లాడుతూ బొమ్మలు తయారీపై తనకు మక్కువ ఎక్కువ అని సుమారు 30 సంవత్సరాల నుంచితాను ఈ రంగంలో దేశ, విదేశాలల్లోని అనేకసంస్థలలో కీలక భాద్యతలు పోషించానన్నారు. 1955లో నోయిడాలో బొమ్మలను తయారుచేశామని అప్పట్లో దేశంలో డిస్నీ లైసెన్స్ తనసంస్థకుమాత్రమే ఉండేదని తెలిపారు. 1997 నుంచి 2000 తయారుచేయాలన్నదే తన లక్ష్యమని అయితే ఆ సమయంలో ముడిసుకు సమస్య ఎదుర్కొవలసి వచ్చిందనిఅన్నారు. ఎన్ని కష్టనస్టాలువచ్చినా నాణ్యమైన బొమ్మల తయారీలో వెనుకడగు వేయకూడదన్న లక్ష్యం ఒకపక్క చైనా బొమ్మలకు ధీటుగా భారతదేశ అత్యంత నాణ్యమైన ప్రమాదరహితమైన బొమ్మలు తయారుచేసి మార్కెట్లోకితేవాలన్న సంకల్పంతో తాను రెండువేల 2011-12 మధ్య తిరుపతి దగ్గర ఉన్న శ్రీ సిటీలో పల్స్‌ప్లష్ బొమ్మల తయారీకి శ్రీకారం చుట్టానని చెప్పారు. శ్రీసిటీలో కేవలం ఐదు ఎకరాల్లో ఏర్పాటుచేసిన పరిశ్రమలో ఎగుమతులకు అనువైన బొమ్మల తయారుచేస్తున్నామని అజయ్‌సిన్హా తెలిపారు. ఆ తర్వాత కాకినాడలో 300 ఎకరాల్లో పల్స్‌ప్లష్ బొమ్మల తయారీ పెద్ద ఎత్తునజరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు పెద్ద ఎత్తున రావడంతోతమ కార్యకలాపాలను విశాఖపట్నం నగరానికి మార్చు కున్నామని అజయ్‌సిన్హా తెలిపారు. విశాఖలో ప్రస్తుతం నడుస్తున్న తమ కంపెనీని మరింతగా విస్త రించినందుకు రాష్ట్ర ప్రభుత్వ సహాయసహకారాలకోసం ఎదురుచూస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం విశాఖలో తయారువుతున్న బొమ్మలను స్వదేశీయులేకాకుండా, విదేశాలలో ఉన్న చిన్నారులకు గ్లోబల్ ఈ-కామర్స్‌లోని డిస్నీ, వాల్మార్ట్, టెస్కో, హాస్బ్రో, స్పిన్‌మాస్టర్ తదితర వ్యాపార సం స్థల ద్వారా న్యూయార్క్ ఫ్లోరిడా, శాన్‌ఫ్రాన్సిస్కోతో పాటు యుఎస్‌లోని మరిన్ని నగరాలకు తమ బొమ్మలను విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

# సంస్కృతం పవిత్రమైన భాష

## కేంద్రప్రభుత్వం సంప్రదాయ భాష ప్రోత్సాహానికి సహకారం: ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**తిరుపతి,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం ఐదువేల మాట్లాడే భాషల భాండాగారాన్ని కలిగి ఉన్నప్పటికీ, సంస్కృతం మాత్రమే పవిత్రమైన భాషగా పరిగణించబడుతున్నదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టీస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఇది చాలా పురాతన సాహిత్యం, జ్ఞానం ,సంస్కృతి యొక్క ప్రాథమిక మూలంగా నిలిచిందన్నారు. సంస్కృత భాషను ప్రోత్స హించడానికి దేశంలోని వందలాది విద్యాసంస్థల్లో సంస్కృతం బోధించబడుతూ ఒక సబ్జెక్ట్‌గా కొనసాగుతోందని గుర్తు చేశారు. ఈ భాషను ప్రోత్స హించడానికి కేంద్రప్రభుత్వం గత మూడు దశాబ్దాలుగా తన నోడల్ ఏజెన్సీ రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ న్యూఢిల్లీ ద్వారా అనేక పథకాలు అమలుచేస్తోందని అన్నారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సదస్సు ముగింపుకు ముఖ్య అతిథిగా గవర్నర్ జస్టీస్ నజీర్

≫7



శుక్రవారం తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో తాళపత్రగ్రంథాలను పరిశీలిస్తున్న గవర్నర్ నజీర్

# ఎపిపిఎస్సీ గ్రూప్-1 ఫలితాలు విడుదల

## ఆగస్టు 2నుంచి ఇంటర్వ్యూలు

**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలు విడుదలయ్యాయి. జూన్ 3 నుంచి 10వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా 10 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు 5,028 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పూర్తి పకడ్బందీ వాతావరణంలో ఈ పరీక్షలను నిర్వహించారు. అధికారులు పరీక్షల సమయంలో పలు పర్యాయాలు తనిఖీలు నిర్వహించారు. నిఘా ఏర్పాటు చేసారు. అన్ని పరీక్షా కేంద్రాలను ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ స్వయంగా తనిఖీలు చేసారు. ఈ పరీక్ష ఫలితాలను రికార్డు స్థాయిలో ప్రకటించి. ఎంపికల ప్రక్రియను పూర్తి చేస్తామని ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ ప్రకటించారు. ఈ పరీక్షా ఫలితాలను ఈ రోజు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధికారులు విడుదలచేసారు. మొత్తం111 గ్రూపు-1 ఉద్యోగాల కు 259 మందిని

≫2

# నా 'మహాశక్తి' రథసారధులు ఆడబిడ్డలే



శుక్రవారం చంద్రబాబుకు శాలువాకప్పి సత్కరిస్తున్న వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ అనురాధ తదితరులు

## మహిళల జీవితాలు మార్చటమే లక్ష్యం

## జగన్ అసమర్ధ పాలనతో రాష్ట్రం నాశనం

## మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రారంభంలో చంద్రబాబు

**అమరావతి, జూలై 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ఆడబిడ్డల అభివృద్ధి, సంక్షేమం కోసమే 'మహాశక్తి'ని తీసుకురాబోతున్నామని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మహాశక్తి కార్యక్రమాన్ని ప్రకటించినపుడు ఈ మహాశక్తి రథసారధులుగా ఎంతోమంది ముందుకు పోవటానికి ఎంతోఉత్సాహంగా వచ్చారని అందుకు శుభాకాంక్షలు అని అన్నారు. శుక్రవారం తెదేపా జాతీయ కార్యాలయంలో మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రారంభ సభలో చంద్రబాబు మహిళల నుద్దేశించి ప్రసంగించారు. తెదేపా రాకముందు, వచ్చిన తర్వాత మహిళల ప్రాధాన్యత గతాన్ని గుర్తుచేసుకుని భవిష్యత్తుకు నాంది పలకాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. తాను అధికారంలోని ఉండగా పలు పబ్లిక్ పాలసీలు తీసుకొచ్చానని, వాటి విధానాల వల్ల ఇవాళ హైదరాబాద్ భారతదేశంలో నెంబర్1 గా తయారైందంటే ఆరోజు నేనిచ్చిన విజన్‌యే కారణమని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన తెలుగు జాతిబిడ్డలు ప్రపంచం అంతా వెళ్లారంటే ఆరోజు వారికి ఐటిని ఒక ఆయుధంగా ఇచ్చానన్నారు. ఇవాళ ఆ ఐటి ఆయుధం నాలెడ్జ్ ఎకానమీలో ఎక్కడిపోయినా బ్యాక్‌బోన్‌గా తయారై ప్రపంచంలోనే ఒక పారిశ్రామికవేత్తలు కావాలన్నా, ఒక సంపద సృష్టించాలన్నా సునాయా సంగా చేయగలుగుతున్నారంటే 25 ఏళ్లకిందట నేనిచ్చిన విజన్ అదిఅన్నారు. ఇవాళ అందుకనే ఆన్నీ ఆలోచించి ఒక కార్యక్రమం తీసుకున్నానని, అదే మహాశక్తి' అని అన్నారు. ఈ పేరు కూడ నా మనసులోంచి వచ్చిందేనని అన్నారు.

≫2

# మద్య నిషేధం పేరుతో కోట్లు గడిస్తున్న సర్కార్

## తణుకు 'వారాహి' యాత్రలో పవన్

6వ



శుక్రవారం తణుకులో జరిగిన సభలో మాట్లాడుతున్న పవన్

# చంద్ర 'యానం'

≫ భారత్ జెండా జాబిల్లిపై రెపరెపలాడే రోజు వచ్చేస్తోంది.. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 2గంటల 35 నిమిషాల 13 సెకన్లకు భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఎల్వీఎం3-ఎం4 రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగి వైపు దూసుకెళ్లింది. అది ఆరా దూసుకెళ్లడమే కాదు. 150కోట్ల దేశ ప్రజల ఆశలను మోసుకెళ్లింది.. ఏమిటి.. బాహుబలి రాకెట్‌విజయాలు కొత్తకాదు. ప్రయోగ సమయాన 43.5 మీటర్ల ఎత్తు 642 టన్నుల బరువు, 4మీటర్ల వ్యాసంతో కూడిన ఈ భారీ రాకెట్.. 3895కిలోలబరువున్న చంద్రయాన్-3నిఅంతరిక్షంలోకిపంపేడిగా తీసుకెళ్లింది.

**దూకుడులో తగ్గేదేలే..**

ఘన, ద్రవ, క్రయో ఇంధనాలతో కూడిన మూడు దశల బాహుబలి రాకెట్ శాస్త్రవేత్తల నమ్మకాన్ని నిమిషాల్లోనే నిలబెట్టింది. ఇటీవల రెండుసార్లు ఏకంగా ఒకటి కాదు 36 చొప్పున ఉపగ్రహాలను అంతరిక్షంలో నిర్దేశించిన కక్ష్యకు మోసుకెళ్లిన ఈ రాకెట్‌కు కేవలం ఒక్క ఉపగ్రహం ఒక లెక్కా.. ఏమిటి.. అంటూ ఇది దూకుడు ప్రదర్శించింది. లాంచ్ వెహికల్ మార్క్3-మిషన్4 రాకెట్ అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేసుకుంది. గతంలో జీఎస్ఎల్వీ మార్క్3 పేరుతో ఉన్న ఈ రాకెట్‌ను ఎల్వీఎం3-ఎం4గా పేరు మార్చారు. పేరు మారిన తర్వాత వరుసగా ఈ సిరీస్‌లో ఇది నాలుగో విజయం కావడం విశేషం.

చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లిన రాకెట్ ఒక్కో దశను విజయవంతంగా ముగించుకొని అంతరిక్ష యానం చేసింది. కౌంట్‌డౌన్ పూర్తవగానే రాకెట్‌కు ఇరువైపులా ఉన్న బలమైన ఒక్కొక్కటి 200 టన్నుల ఘన ఇంధనాన్ని కలిగి ఉన్న స్ట్రాపాన్ మోటార్లు అంటుకున్నాయి. ఆ తర్వాత 108 సెకన్లకు ఎల్110గా పిలిచే 110 టన్నుల ద్రవ ఇంధనం కౌంట్‌డౌన్ సమయంలో కూర్చిన రెండో దశ అంటుకుంది. 127 సెకన్లకు రెండు ఘన ఇంధన బూస్టర్లు విడిపోయాయి. అప్పటి రాకెట్ అంతరిక్షంలో 62 కిలోమీటర్ల దూరం వెళ్లిపోయింది. 194 సెకన్లకు రాకెట్ పైభాగంలో ఉపగ్రహానికి మూతగా ఉన్న హీట్ షీల్డ్ విడిపోయింది. రాకెట్ ప్రయోగం జరిగిన 305 సెకన్లకు రెండవ ద్రవ ఇంధన దశ విడిపోయింది. మరో రెండు సెకన్ల వ్యవధిలో కీలకమైన క్రయో ఇంధన దశ మండుకుంది. ఈ దశ ప్రయాణం మీదనే ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు దేశ ప్రజలు దృష్టి పెట్టారు. సి25గా పిలిచే మూడవ దశలో క్రయో ఇంధనం కూర్చి ఉన్నారు. ఈ దశ అత్యంత వేగవంతంగాను, సుదూరంగాను నడిచింది. నిర్దేశించిన కక్ష్యకు ఉపగ్రహాన్ని చేర్చాలంటే క్రయో ఇంజన్ దశ అత్యంత కీలకమైనది. మన శాస్త్రవేత్తలకు అప్పుడప్పుడు ఇబ్బంది పెట్టిన దశ కూడా ఇదే. అయితే శుక్రవారం నాటి ప్రయోగంలో క్రయో ఇంజన్ దశ శాస్త్రవేత్తల నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నడిచింది. రాకెట్ ప్రయోగం జరిగిన 954 సెకన్లకు ఈ క్రయో దశ విడిపోయింది. ఆ తర్వాత 15 సెకన్లలో చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ దృశ్యాలు రాకెట్‌లోని కీలక కెమెరాలు చిత్రీకరించి భూకేంద్రానికి పంపించడం శ్రీహరికోటలో పెద్ద తెరల మీద శాస్త్రవేత్తలు, మీడియా వారు వీక్షించడం, చప్పట్ల మోత వినిపించడం క్షణాల్లో జరిగిపోయాయి. అంతరిక్షంలోని భూమికి దగ్గర దూరం 170 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 36500 కిలోమీటర్ల భూస్థిర కక్ష్యలో ఈ ఉపగ్రహం క్షేమంగా చేరింది.



ప్రయోగ విజయం తర్వాత రాకెట్ నమూనాను మీడియాకు చూపిస్తున్న జితేంద్రసింగ్, సోమనాథ్

**ఇక సాఫ్ట్ ల్యాండింగే మిగిలింది**

ప్రస్తుతం అంతరిక్షంలోని భూబదిలీ కక్ష్యలో ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహం 24రోజుల పాటు భూమిని చుట్టి చంద్ర కక్ష్యలో ప్రవేశించాల్సి ఉంది. చంద్రుని కక్ష్యలో పరిభ్రమిస్తూ ఉపగ్రహంలోని ప్రొపల్షన్ మాడ్యూల్ క్రమంగా చంద్రుని సమీప ప్రాంతానికి వెళ్లి అక్కడ ల్యాండర్‌ను విడిచిపెడుతుంది. ఈ ల్యాండర్ చంద్రుని దగ్గరకు వెళ్లి శాస్త్రవేత్తలు నిర్దేశించిన విధంగా ఆగస్టు 23 లేదా 24 తేదీలలో సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది. ప్రపంచంలోని ఏ దేశమూ పరిశోధన చేయని చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండర్ క్షేమంగా, భద్రంగా దిగితే మనం మిగిలిన మూడు దేశాలతో సమానమవుతాం. చంద్రయాన్-2 ఉపగ్రహప్రయోగంలో అదిజరగలేదు. క్రాష్ ల్యాండింగ్ జరగడంతో అప్పట్లో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు పేలిపోయాయి. అయితే రాకెట్ వేగం ఎంత ఎక్కువగా ఉంటుందో సాఫ్ట్ ల్యాండింగ్ సమయాన శాటిలైట్ అంత తక్కువవేగంగా చంద్రునిపై దిగాల్సి ఉంది. శుక్రవారంఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలో చేరేటప్పుడు మన రాకెట్ వేగం సెకనుకు 10 కిలోమీటర్ల కన్నా ఎక్కువగా ఉంది. చంద్రునిపై ల్యాండర్ దిగే సమయానా దాని వేగం సెకనుకు కేవలం 0.5 మీటర్లుగా ఉంటుంది. ఇంత సాఫ్ట్‌గా చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండర్ దిగిన తర్వాత కొన్ని సెకన్ల వ్యవధిలో అందులోని బుల్లి రోవర్ బయటకు వస్తుంది. ఆ రోవర్ కొంతమేర చంద్రునిపై నడిచి పరిశోధనలు చేస్తుంది. ఇప్పటికే మనం చంద్రునిపై నీటి జాడలు ఉన్నట్లు కనుగొన్నాం. ప్రస్తుత ప్రయోగించిన రోవర్‌కూడా చంద్రునిపై దిగి పరిశోధన చేస్తే అందులోని కెమెరాలు ల్యాండర్‌కు సమాచారం పంపిస్తాయి. ఆ సమయాన ల్యాండర్‌లో అమర్చిన కెమెరాలు రోవర్‌కు సమాచారం అందిస్తాయి. ఈ రెండు సమాచారాలను అందుకున్న ఇస్రోశాస్త్రవేత్తలు విశ్వ వ్యాప్తంగా ఉన్న ఎందరో శాస్త్రవేత్తలకు ఆ అరుదైన సమాచారం అందించబోతున్నారు. అది ఖచ్చితంగా జరగాలని శుక్రవారం దేశ ప్రజలంతా కోరుకుంటున్నారు.

**ప్రధానితో పాటు పలువురు అభినందనలు**

చంద్రయాన్-3 ప్రయోగ విజయం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్రమోదీతో పాటు పలువురు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, ఇతర శాస్త్రవేత్తలను అభినందించారు. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్లో ఈ ప్రయోగాన్ని వీక్షించిన కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖమంత్రి జితేంద్రసింగ్ మొదట సోమనాథ్‌ను అభినందించారు. అనంతరం అక్కడ ఉన్న వేదిక పైకెక్కి విజయానికి చిహ్నంగా ఫొటోలకు ఫోజులిచ్చారు. శ్రీహరికోటలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లేటప్పుడు భారత్ మాతాకి జై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. చంద్రయాన్-3 కక్ష్యకు చేరిన వెంటనే ఉపాసలు పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అక్కడికి కొంచెం దూరంలోని వీక్షకుల గ్యాలరీలో ఎందరో క్రిక్కిరిసిన జనం ఈ ప్రయోగాన్ని అద్భుతం ఆనందంగా పులకించిపోయారు.

# ఎక్కువ ఫలసాయం

≫ మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటా యన్నారు. టమోటోను నిత్యావసర వినియోగం తో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగా కుడా విని యోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎం పికచేసి సాగు చేయాలన్నారు. పంటల ఉత్ప త్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయ న్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, చీనీ., టమోటా, బత్తాయి, నిమ్మ ఇతర పం టల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రైతు తన పంటను అమ్ముకునేలా మార్కెటిం గ్‌శాఖ తోడ్పాటు అందించాలన్నారు. కనీస గిట్టు బాటు ధర రాని పక్షంలో ధర స్థిరీకరణ నిధితో ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రం లో కొత్తగా ఏర్పాటు చేయదలిచిన గోదాములు తదితర అంశాలపై సీఎం జగన్‌కు అధికారులు పలు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించారు. దశలవారిగా కాకుండా ఒకే సారి గోదాముల నిర్మాణం చేపట్టాలని సీఎం జగన్ స్పష్టం చేసారు. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం విధిగా ప్రతిమండలంలో శీతల గిడ్డంగి, శీతల గదులు ఉండాలన్న మన లక్ష్యం ఖచ్చి తంగా అమలు చేయాలన్నారు రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.6940 కోట్లు అం దించినట్లు తెలిపారు. రైతు భరో, కిసాన్ యోజన కింద రూ.7,220 కోట్లు అందించామన్నారు. రైతులకు యూనివర్శల్ బీమా పథకం కల్పించిన ఒకే ఒక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ఏపీ సీడ్స్‌కు జాతీయ స్థాయిలో అవార్డులు లభిం చాయన్నారు. విత్తనాల రాయితీకి రూ.200కోట్లు కేటాయించామన్నారు. ఆర్బీకెల ద్వారా రూ.450 కోట్లు విలువైన ఎరువులు సరఫరా చేస్తున్నా మన్నారు. ఆర్బీకెల్లో 50వేలటన్నుల ఎరు వు లను నిల్వ చేస్తున్నామన్నారు. వ్యవసాయ సలహా మండళ్ళను ఏర్పాటు చేసామన్నారు. వాటర్ గన్స్ అవసరమే రాలేదన్నారు. రూ.6.01లక్షల కోట్ల వ్యవసాయ రుణాలు మంజూరు చేసామన్నారు. 9లక్షల మంది కౌలు రైతులకు లబ్ది చేకూరింద న్నారు. 3.50లక్షల మంది సన్నకారు రైతులకు రాయితీలపై స్ప్రేయర్లు, డ్రోనుల ద్వారా పురుగుమందుల పిచికారి చేసేలా చర్యలు, ఆర్బీకెల ద్వారా 10వేల డ్రోనులను రైతులకు అందిస్తా_మన్నారు. చిరుధాన్యాలు సమగ్ర సాగు విధానం తీసుకుని వచ్చామన్నారు. చిరు ధాన్యాల సాగు హెక్టారుకు రూ.6వేల ప్రోత్స హాకం అంది స్తామన్నారు. రాష్ట్రంలో పట్టుపరిశ్రమ ప్రగతి పథంలో ఉందన్నారు. ప్రపంచ బ్యాంకు సైతం వ్యవసాయరంగంలో మనం అనుసరిస్తున్న విధా నాలను అభినందించిందన్నారు. ఈ అంశాలను సీఎం జగన్ సమీక్షా సమావేశంలో ప్రస్తావిం చారు. వ్యవసాయరంగానికి తమ ప్రభుత్వం చేయూతగా నిలుస్తున్న విషయం తెలిపారు. ఇప్పటికే వ్యవసాయరంగానికి రూ.11,589 కోట్లు 2023-24 ఆర్థిక బడ్జెట్‌లో కేటాయిం చారు. వ్యవసాయానికి ప్రత్యేకించిన బడ్జెట్‌లో రూ.41,436కోట్లు కేటాయించారు. 8,837 రైతుభరోసా భవనాలు, వివిధ స్థాయిలో ఉన్నా యన్నారు. 155లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగిందన్నారు. ఆర్‌బికెలు 10,778 కేంద్రాలకుగాను 172 అర్బన్, 363 గ్రామీణ సొంత భవనాలు మొత్తం 535 సొంత భవనాలు ఉన్నాయన్నారు. మిగిలిన 10,243 కేంద్రాలు శాశ్వత భవనాలు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూ రయ్యాయన్నారు, 2022-23 సంవత్స రానికి మన దేశం తరపున ఎఫ్ఏ ఛాంపియన్ అవా ర్డుకు రైతు భరోసా కేంద్రాలు నామినేట్ చేయబ డ్డాయన్న విషయాన్ని మనం కీలకంగా గుర్తిం చామన్నారు. మనం వ్యవసాయంలో తీసుకుని వస్తున్న సంస్కరణలకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఉండటమే కాకుండా ఒక రోల్‌మోడల్‌గా తీసుకుంటున్నారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు బృందం ఇటీవల వ్యవసాయంలో మనం చేప ట్టిన మార్పులు ఇతరంశాలపై ప్రశంసలు తెలిపిం దన్నారు. అందుకే వ్యవసాయ అనుబంధ రంగాల ప్రగతిలో రైతు భరోసా కేంద్రాలు నూతన చరి త్రను సృష్టిస్తున్నాయన్నారు.. ఆర్‌బికెఛానల్, రైతు భరోసా మాస పత్రిక పనిచేస్తున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలకు రూ.41,55 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. మన ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్స రంలోనే రాష్ట్రంలో ఆహార ధాన్యాలు ఉత్పత్తి ఎన్నడు లేనంతగా రికార్డు స్థాయిలో 175 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. ఇక 2021-22 సం వత్స రంలో గులాబ్ తుఫాను, నవంబర్ 2021 అధిక వర్షాలు వచ్చినా ఆహార ధాన్యాల ఉత్పత్తి 155లక్షల మెట్రిక్‌టన్నులు నమో దైందన్నారు. 2022-23ఆర్థిక సంవత్స రానికి 169 లక్షల మెట్రిక్ టన్నులు ఆహార ధాన్యాలు దిగుబడులు వస్తాయనిఅంచనా వేసామన్నారు. వ్యవసాయ శాఖమంత్రి గోవర్ధన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి కెఎస్ జవహారెడ్డి, అగ్రిమిషన్ వైస్ ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖసలహాదా రుడు తిరుపాల్‌రెడ్డి, వ్యవసాయశాఖముఖ్య కార్య దర్శి గోపాలకృష్ణదివ్వేది, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ పి, హరికిరణ్, ఉద్యానవన శాఖ కమి షనపర్ ఎస్ఎస్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం చంద్రయాన్-3 ప్రయోగాన్ని వీక్షించడానికి శ్రీహరికోటలో క్రిక్కిరిసిన జనం

# ఇస్రోకి 'మూడొచ్చింది'

## చంద్రయాన్-3 ప్రయోగంలో అంతా మూడు సంఖ్యే

**శ్రీహరికోట (తడ), జూలై 14 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి శుక్రవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించిన చంద్రయాన్-3 ప్రయోగంలో ఈ సారి మూడు సంఖ్యకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ఉపగ్రహం పేరే చంద్రయాన్-3. ఇందులో ల్యాండర్, రోవర్‌తో పాటు ప్రొపల్షన్ మాడ్యూల్ అనే మూడు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిండిన పరికరాలను పంపించారు. దీనికి తోడు మన రాకెట్ పేరు కూడా ఎల్వీఎం3 అని వేరే చెప్పక్కర్లేదు. చంద్రయాన్ ప్రయోగాలు మొదలుపెట్టిన తర్వాత మూడు ప్రయోగాలకు ముగ్గురు ప్రముఖులు ఛైర్మన్లుగా వ్యవహరించారు. మొదటి ప్రయోగానికి జి.మాధవన్ నాయక్, చంద్రయాన్-2కు కె.శివన్, ప్రస్తుతం ముచ్చటగా మూడవ ప్రయోగానికి ఎస్.సోమనాథ్‌లు ఇస్రో ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. మూడు చంద్రయాన్ ప్రయోగాలు చేపట్టిన రాకెట్లు మూడు పేర్లతో రూపొందించడం మరో విశేషం. తొలి ప్రయోగం పిఎస్ఎల్‌వి సి-11 పేరుతో రూపొందించిన రాకెట్ ద్వారా జరిగింది. రెండవ చంద్రయాన్ జీఎస్ఎల్‌వి మార్క్3 పేరుతో రూపొందించిన రాకెట్ ద్వారా జరిగింది. మూడవ ప్రయోగం ఎల్వీఎం3-ఎం4 పేరుతో రాకెట్‌ను నిర్మించి శుక్రవారం గగన తలానికి గురిపెట్టి వదిలారు. ఇదిలావుంటే చంద్రయాన్-3 ప్రయోగంలో మూడు కీలక పరిశోధనలు ఉన్నాయి. అందులో ఒకటి ఉపగ్రహం ప్రస్తుతం అంతరిక్షంలోని భూకక్ష్యలో పరిభ్రమిస్తోంది. రెండవది చంద్రుని కక్ష్యలో ప్రవేశించి కొన్నిరోజుల పాటు జాబిల్లి చుట్టూ తిరగాల్సి ఉంది. మూడోది చంద్రునిపై దిగే ల్యాండర్, రోవర్‌లు చంద్రునిపై తిరుగుతూ పరిశోధనలు చేయాల్సి ఉంది. ఈవిధంగా చంద్రయాన్-3 పేరుకు తగ్గట్లే మూడు సంఖ్య ఈ సారి ప్రాధాన్యతను కలిగి ఉంది.

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:14/07/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:195 | DAY - KUIL SERIES Dr No:195 |
| 1st Prize Rs.100000/- 486188 | 1st Prize Rs.100000/- 695827 |
| 2nd Prize Rs.7000/- 68175 | 2nd Prize Rs.7000/- 75815 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04673 05890 09697 32185 39870 | 20260 28449 32688 34052 36606 |
| 46589 67889 69139 76755 89804 | 40372 43068 64458 73204 81427 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0709 1882 2509 4077 4248 6655 6963 | 0953 1010 1115 2774 2829 3616 4831 |
| 7304 7745 8489 | 6373 7624 8218 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0727 1145 1349 1658 2614 4939 5094 | 0202 1066 1616 4671 5085 7026 7622 |
| 5379 7578 8226 | 8193 9627 9691 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 0863 2467 3630 5034 6822 8664 | 0252 1957 3436 4840 6157 7712 9347 |
| 0115 0895 2505 3738 5257 6916 8777 | 0316 2036 3437 4873 6206 7716 9351 |
| 0160 0908 2533 3775 5290 7182 8861 | 0324 2308 3494 4912 6285 7781 9395 |
| 0224 1011 2560 3862 5318 7211 9076 | 0565 2384 3508 5040 6375 7961 9436 |
| 0250 1059 2791 3893 5342 7245 9446 | 0631 2445 3526 5070 6380 7981 9507 |
| 0255 1107 2797 3941 5385 7330 9494 | 0663 2495 3539 5130 6658 8108 9512 |
| 0407 1181 2865 4177 5750 7853 9499 | 0825 2566 3640 5162 6905 8301 9522 |
| 0425 1188 2873 4326 5799 7986 9545 | 0920 2627 3718 5195 6913 8435 9670 |
| 0469 1303 2907 4482 5820 7997 9645 | 1095 2645 3756 5356 6984 8472 9855 |
| 0516 1674 3014 4510 5905 8415 9970 | 1258 2743 3877 5427 7125 8977 9865 |
| 0554 1896 3111 4548 6219 8482 | 1357 2858 3893 5656 7201 8980 |
| 0556 2011 3333 4585 6223 8485 | 1454 2932 4485 5745 7397 9043 |
| 0574 2115 3414 4801 6246 8509 | 1591 2991 4526 5829 7485 9059 |
| 0663 2292 3440 4838 6303 8545 | 1659 3136 4710 6001 7513 9219 |
| 0685 2410 3580 4886 6389 8546 | 1894 3351 4783 6131 7585 9332 |

| ROSA DEAR GOLD FRIDAY DrawDate on:14/07/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:195 | DAY - DEAR SERIES Dr No:195 |
| 1st Prize Rs.100000/- 371849 | 1st Prize Rs.100000/- 927685 |
| 2nd Prize Rs.7000/- 61628 | 2nd Prize Rs.7000/- 97576 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01644 10285 24231 26985 28060 | 08621 25432 38408 45326 48857 |
| 28163 37584 44017 60141 99064 | 55783 72514 77583 89501 94809 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0755 0773 1995 2921 4186 4931 4999 | 0261 1730 2559 3314 6029 6210 7085 |
| 6952 7022 8852 | 7921 9319 9407 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2368 2684 2937 3359 3719 5404 5956 | 1071 2132 3461 4488 7433 7587 8781 |
| 6356 7288 7949 | 9380 9461 9736 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0187 1187 2693 4201 5958 7285 8954 | 0003 1351 2800 4026 6261 8010 9525 |
| 0189 1189 2742 4267 6065 7632 9012 | 0004 1382 2946 4126 6308 8022 9678 |
| 0249 1220 2792 4447 6090 7881 9430 | 0036 1399 3061 4144 6472 8035 9742 |
| 0258 1313 2827 5064 6132 7959 9459 | 0165 1464 3146 4211 6487 8125 9744 |
| 0389 1363 3066 5163 6272 8038 9478 | 0421 1557 3151 4218 6516 8143 9762 |
| 0494 1410 3158 5165 6297 8201 9616 | 0486 1615 3494 4249 6606 8256 9807 |
| 0639 1509 3219 5318 6328 8283 9647 | 0552 1801 3503 4370 6908 8580 9850 |
| 0683 1629 3256 5397 6527 8325 9725 | 0569 1882 3510 4711 6917 8588 9901 |
| 0721 1694 3446 5442 6551 8351 9854 | 0675 1957 3550 4866 6940 8690 9947 |
| 0777 1884 3627 5483 6657 8426 9940 | 0707 2098 3607 4967 7525 8793 9969 |
| 0789 2006 3745 5584 6869 8629 | 0772 2275 3627 5101 7581 8861 |
| 0810 2145 3761 5634 6880 8690 | 0857 2597 3774 5179 7792 8864 |
| 1012 2234 3795 5677 6928 8699 | 0966 2629 3834 5930 7925 8992 |
| 1061 2282 3815 5752 7204 8771 | 1054 2671 3838 6028 7926 9309 |
| 1100 2424 4085 5762 7235 8801 | 1249 2758 3888 6214 8007 9481 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:14/07/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:195 | DAY - VAIRAM SERIES Dr No:54 |
| 1st Prize Rs.100000/- 176594 | 1st Prize Rs.50000/- 622922 |
| 2nd Prize Rs.7000/- 85448 | 2nd Prize Rs.7000/- 62356 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07743 11763 20862 28171 30840 | 13498 16111 34595 45201 45954 |
| 37176 39896 46692 53843 53968 | 60862 72578 86122 88999 97832 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0157 0894 2510 2942 3182 3918 4292 | 0398 0486 3508 3724 5217 7473 7813 |
| 4478 5068 6634 | 8530 8935 9133 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0110 0131 2118 2605 3861 5745 6340 | 2210 2252 2378 3183 5854 5958 6300 |
| 6956 7599 7622 | 7078 8745 8887 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1641 3190 4940 6116 7390 8782 | 0034 1419 2842 4165 5977 7045 8790 |
| 0138 1851 3339 4978 6156 7562 9001 | 0099 1578 2912 4223 5991 7049 8975 |
| 0338 1872 3440 4986 6160 8091 9144 | 0128 1658 2971 4241 5993 7050 9205 |
| 0342 2006 3509 5041 6238 8160 9238 | 0180 1698 3187 4435 6005 7051 9268 |
| 0491 2072 3723 5139 6354 8166 9515 | 0309 1856 3281 4438 6069 7219 9389 |
| 0525 2225 3798 5381 6356 8180 9618 | 0325 1869 3325 4677 6123 7242 9584 |
| 0661 2290 3819 5406 6426 8193 9669 | 0331 1873 3339 4726 6234 7304 9593 |
| 0715 2353 4053 5490 6789 8432 9803 | 0513 1876 3362 4797 6567 7552 9615 |
| 0743 2447 4165 5584 6809 8587 9876 | 0664 2086 3497 4874 6653 7693 9660 |
| 0811 2701 4489 5608 6823 8598 9926 | 0792 2096 3609 4884 6701 8252 9800 |
| 0842 2735 4498 5655 6853 8615 | 0835 2204 3691 5415 6768 8392 |
| 1105 2859 4584 5822 7039 8668 | 0852 2347 3694 5671 6792 8395 |
| 1152 2887 4585 5958 7121 8742 | 0928 2464 3783 5857 6798 8733 |
| 1349 2898 4813 5970 7181 8746 | 1188 2660 3925 5922 6837 8749 |
| 1503 2904 4851 6104 7317 8772 | 1273 2833 4155 5931 6865 8764 |

| NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:14/07/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:195 | DAY - MANI SERIES Dr No:54 |
| 1st Prize Rs.50000/- 286514 | 1st Prize Rs.50000/- 743313 |
| 2nd Prize Rs.7000/- 46017 | 2nd Prize Rs.7000/- 14713 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09658 10675 21852 30007 48872 | 06012 25841 31289 33217 35850 |
| 79584 82759 87530 88186 88461 | 35909 44275 48356 61146 72826 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0534 0774 1558 2452 6714 6996 7256 | 0359 0382 1311 2498 4207 4355 6472 |
| 8521 8750 9719 | 6770 8198 9990 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1094 1354 1904 2491 2606 4519 6109 | 0205 0503 0515 2362 3803 5144 5759 |
| 7263 7918 7984 | 5944 6416 8543 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0243 2279 3586 4753 5913 6938 8911 | 0135 1407 2822 4507 5945 7958 9462 |
| 0350 2282 3688 4755 5935 7067 9046 | 0144 1455 2873 4668 5994 8072 9481 |
| 0451 2591 3690 4767 6015 7112 9150 | 0178 1633 3110 4726 6111 8156 9489 |
| 0631 2615 3947 4848 6128 7658 9390 | 0200 1691 3262 4799 6196 8468 9494 |
| 0681 2730 4046 4868 6164 7695 9412 | 0262 1719 3277 4881 6474 8471 9504 |
| 0860 2770 4159 4871 6360 7710 9502 | 0367 1768 3546 5150 6598 8493 9570 |
| 0903 2851 4165 4873 6385 7822 9622 | 0518 1823 3618 5160 6685 8517 9696 |
| 0908 3017 4242 5028 6436 7991 9689 | 0575 1846 3666 5420 7449 8770 9780 |
| 1178 3050 4249 5048 6516 8020 9793 | 0586 1921 3670 5435 7546 8867 9781 |
| 1184 3069 4296 5185 6545 8187 9936 | 0774 2070 3682 5445 7587 8902 9989 |
| 1248 3263 4339 5314 6549 8428 | 0912 2139 3748 5458 7664 8922 |
| 1323 3314 4411 5370 6665 8561 | 1055 2372 3788 5719 7689 9096 |
| 1776 3479 4526 5529 6696 8764 | 1364 2526 4161 5744 7718 9104 |
| 1809 3496 4593 5709 6846 8799 | 1373 2674 4177 5822 7739 9323 |
| 1949 3556 4662 5786 6921 8906 | 1398 2793 4299 5922 7820 9375 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:14/07/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:195 | DAY - VISHNU SERIES Dr No:195 |
| 1st Prize Rs.50000/- 522746 | 1st Prize Rs.50000/- 937683 |
| 2nd Prize Rs.7000/- 54354 | 2nd Prize Rs.7000/- 47262 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05991 28051 32191 48084 53513 | 10738 24442 36501 47775 58842 |
| 57472 59297 66269 87342 95786 | 60394 66131 68789 74722 86980 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0535 1652 4652 5061 5268 5870 7433 | 0355 1377 3458 3523 5776 6478 7394 |
| 7929 9181 9581 | 7847 7864 8999 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0051 1893 1945 5314 5496 6058 6155 | 0709 1019 4107 4577 5027 5293 7141 |
| 7880 7923 9664 | 7506 8637 9721 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1651 3197 4731 6446 7965 9227 | 0227 1230 3270 5086 6423 7962 9088 |
| 0128 1665 3214 5018 6459 8118 9408 | 0237 1495 3334 5146 6451 7994 9209 |
| 0149 1668 3384 5047 6685 8214 9482 | 0318 1524 3477 5230 6491 8021 9608 |
| 0507 1697 3471 5088 6717 8362 9619 | 0435 1679 3627 5392 6547 8030 9748 |
| 0574 2016 3557 5218 6771 8387 9633 | 0442 1788 3643 5474 6737 8033 9771 |
| 0599 2053 3591 5371 6907 8461 9732 | 0615 2011 4008 5599 6772 8224 9781 |
| 0897 2070 3742 5431 6977 8518 9822 | 0741 2034 4011 5709 6927 8242 9783 |
| 0984 2080 3837 5444 7072 8579 9827 | 0769 2149 4036 5850 6950 8252 9817 |
| 1110 2097 3885 5840 7114 8590 9866 | 0784 2600 4402 5949 7148 8422 9854 |
| 1173 2133 3942 5927 7266 8630 9964 | 0868 2664 4598 6023 7149 8554 9855 |
| 1248 2138 3956 5933 7283 8777 | 0921 2732 4607 6108 7251 8675 |
| 1364 2205 4009 5960 7296 8804 | 1004 2747 4647 6182 7535 8729 |
| 1383 2402 4322 6041 7416 8915 | 1033 3142 4678 6216 7601 8730 |
| 1472 2472 4460 6222 7678 8974 | 1069 3163 4802 6325 7729 8984 |
| 1530 2854 4571 6366 7696 9130 | 1145 3267 4854 6367 7833 9047 |

| SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:14/07/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:195 | DAY - LION SERIES Dr No:54 |
| 1st Prize Rs.50000/- 468824 | 1st Prize Rs.50000/- 967110 |
| 2nd Prize Rs.7000/- 35835 | 2nd Prize Rs.7000/- 12813 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13970 24741 35144 35522 46215 | 12363 23821 34401 34754 45615 |
| 57504 68301 79431 81428 92234 | 56482 67979 78654 89940 91556 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0635 2496 2975 4684 5264 6765 7020 | 0868 1373 2772 3697 4882 6602 6655 |
| 7259 8103 9920 | 8128 8400 9294 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1198 2670 4086 5262 5295 6007 6036 | 0540 1330 1877 3108 3164 6730 7345 |
| 6038 6690 7932 | 8486 9740 9818 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0169 2528 4600 5466 6703 7962 9138 | 0008 1883 3617 4835 6316 7786 8988 |
| 0475 2651 4716 5487 6793 7972 9204 | 0023 1904 3623 4876 6359 7807 9089 |
| 0872 2844 4745 5562 6800 8092 9269 | 0175 2184 3643 4997 6399 7833 9191 |
| 1044 3009 4936 5629 6801 8234 9326 | 0242 2251 3646 5039 6495 7947 9421 |
| 1046 3071 4963 5776 6922 8273 9440 | 0300 2358 3741 5065 6751 7974 9473 |
| 1060 3515 5015 5819 7010 8319 9524 | 0453 2456 3962 5200 7094 8043 9513 |
| 1077 3669 5127 5851 7141 8344 9551 | 0631 2494 4217 5444 7170 8093 9598 |
| 1265 3792 5184 6088 7320 8480 9564 | 0864 2502 4282 5493 7228 8188 9644 |
| 1812 4053 5187 6123 7333 8507 9644 | 0898 2796 4341 5545 7230 8196 9666 |
| 2048 4076 5194 6144 7519 8710 9865 | 1029 3038 4367 5593 7268 8442 9906 |
| 2098 4217 5240 6233 7549 8721 | 1224 3082 4458 5649 7274 8468 |
| 2102 4473 5341 6318 7652 8752 | 1251 3233 4626 5761 7357 8571 |
| 2130 4486 5351 6368 7758 8783 | 1466 3408 4650 5950 7521 8759 |
| 2503 4509 5427 6389 7873 8870 | 1626 3415 4745 5993 7570 8789 |
| 2514 4589 5443 6619 7917 8989 | 1627 3589 4833 6137 7693 8904 |

# ప్రధాని మోడీకి ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం

≫ నెలకొన్న దౌత్యబంధాలకు నిదర్శనంగా మోడీకి ఈపురస్కారం ప్రధానం చేసారు. మాన వహక్కులు, పత్రికా స్వేచ్ఛ, మానవతాధృక్పథం, ప్రభుత్వ పరంగాపర్యటనలు వంటివాటినిఈ పురస్కారానికి కొలమానంగా తీసుకుంటారు. శుక్రవారం మోడీ ఫ్రాన్స్ జాతీయ దినోత్సవ వేడుకల్లో విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. బాసి ల్లీడబేగా పిలిచే ఈ కార్యక్రమాల్లో మోడీ విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. ఫ్రాన్స్ సెనేట్ నాయకు లను కలుసుకున్నారు. ఫ్రెంచ్ ప్రధాని ఎలిజబెత్ బోర్న్‌తో భేటీ అయ్యారు. భారతీయ సంతతి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే మాక్రాన్ ఇచ్చిన ప్రైవేటు విందులో పా ల్గొన్నారు. మాక్రాన్‌తోపాటు ఆయన భార్య బ్రిగెట్టి మాక్రాన్‌కూడా ఈ విందులో పాల్గొ న్నారు. ప్యారిస్‌అధ్యక్ష భవనం ఎలిసీ ప్యాలెస్‌లో మోడీ గౌరవార్థం ఈ విందు ఇచ్చారు.

# ఫలితాలు విడుదల

≫ మౌఖిక(ఇంటర్వ్యూ)లకు ఎంపిక చేసారు. వీరిలో 39మందిని స్పోర్ట్ కోటా ఎంపిక చేసినట్లు తెలిపారు. అభ్యర్దులకు ఆగస్టు 2నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షా ఫలితాలు ,ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్దుల జాబితాను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో ఉంచారు. ప్రతి అభ్యర్ది పేరును ఊరును నెంబరును పూర్తి వివరాలతో పొందు పరిచారు.

## వారం - వర్జ్యం

**15-7-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
త్రయోదశి రా.08-08; మృగశిర రా.12-45
శేష వర్జ్యం ఉ.07-09
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# నా 'మహాశక్తి' రథసారధులు ఆడబిడ్డలే

≫ ఈ మహాశక్తి ఈ రాష్ట్రంలోని 2కోట్ల 50లక్షల మంది మహిళల జీవితాన్ని మార్చటమేకాకుండా మీకుటుంబాలను అభివృద్ధి చేసే శక్తి మీ చేతికి ఇస్తున్నానని అన్నారు. తొలిసారిగా 1986లో మన నాయకుడు ఎన్టీఆర్ ఆలోచించి బిడ్డలంతా సమానమని, మగ, ఆడపిల్లలకు సమానంగా ఆస్తిహక్కులు ఉండాలని నిర్ణయించారన్నారు. ఆపై 30 ఏళ్లకు దేశంలో అది చట్టంగా వచ్చిందన్నారు. అంతేకాకుండా పద్మావతీ మహిళా యూనివర్సిటీని పెట్టి దేశంలోనే గొప్ప ఘనత తెదేపాకే దక్కిందన్నారు. ప్రతి కి.మీకు ఒక ఎలిమెంటరీ స్కూల్ పెట్టామని, 2 కి.మీ ఒక అప్పర్ ప్రైమరీ స్కూల్, 5 కి.మీకు ఒక హైస్కూల్‌ను పెట్టింది తెదేపా ప్రభుత్వమే అన్నారు. అదేవిధంగా మండలానికి ఒక జూనియర్ కళాశాల, రెవెన్యూ డివిజన్‌కు ఒక ఇంజనీరింగ్ కళాశాల, జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 8,9,10 చదువుకునే ఆడపిల్లలకు సైకిళ్లు ఇచ్చామన్నారు. ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33శాతం రిజర్వేషన్లు అమలుచేశామన్నారు. మన జనాభాలో సగం మహిళే అని, వీరికి తిరుగులేదని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలను కండక్టర్లుగా నియమించినట్టు గుర్తుచేశారు.. ఇపుడైతే ఏకంగా బస్సులను నడిపే శక్తి మహిళలకు వచ్చేసిందన్నారు. మన ఇళ్లలో గమనిస్తే కొడుకు కంటే కోడలికే ఎక్కువ జీతం వస్తోందని అన్నారు. ఒక బిడ్డకే రూ.15వేలు ఇచ్చి ఆ బిడ్డనే చదివిస్తే మరో బిడ్డ పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు.. ఆ తల్లి ఒప్పుకుంటుందా? అందుకే మహాశక్తిలో భాగంగా ఇంట్లో ఎందరు ఆడపిల్లలుంటే అందరికీ ఆర్థికసాయం అందించబోతున్నామని తెలిపారు. ఆడవారికి సహనం, తెలివితేటలు ఎక్కువ అని చెబుతూ, పిల్లలను కని, పెంచే శక్తి మహిళలకే ఉందన్నారు. ఆడబిడ్డ పుడితే భారమనే రోజుల్లోనే రూ.5వేలు డిపాజిట్ చేశామన్నారు.. బ్యాంకుల ద్వారా సర్టిఫికెట్లు ఇచ్చామని, ఆ తర్వాత ఆ సాయం వారి చదువుకు ఉపయోగపడిందని అన్నారు. పెళ్లికి రూ.20వేలు ఆడపిల్లలకు ఇచ్చామని తెలిపారు. ప్రతిభా భారతిని మహిళా స్పీకర్‌గా పెడితే, వైఎస్ రాజశేఖరరెడ్డి 'స్పీకర్ మహోదయ' అని సంబోధించారని అన్నారు. ఇళ్ల పట్టాలు మహిళల పేరు మీదనే ఇచ్చామని గుర్తుచేశారు. ఇళ్లు కటించామని, రుణాలు మహిళల పేరు మీదనే ఇచ్చామన్నారు.. డ్వాక్రా ఏర్పాటుతో మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశామన్నారు. నా తల్లి వంటిల్లో పడిన ఇబ్బందులు చూశానని, దీపం పథకం తెచ్చి మహిళల జీవితాల్లో పండగలు తెచ్చామన్నారు. నేడు గ్యాస్ సిలిండర్ ధర చూసి మళ్లీ కట్టెల పొయ్యి దగ్గరకు పోయే స్థితి వచ్చిందన్నారు. అందుకే తెదేపా అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. తాను డ్వాక్రా సంఘాలను పెడితే చాలా మంది ఎగతాళి చేశారని, మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తెచ్చామన్నారు.

రాష్ట్రంలోని 2కోట్ల 50లక్షల మంది మహిళలు ముందుకు వచ్చి అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని, అన్ని సమస్యలకు పరిష్కారం మహాశక్తి సంకల్పం అన్నారు. మహాశక్తి దసరా బ్యాండ్లు వేసుకుని ప్రజల్లోకి వెళ్లండని, 41 రోజులు దీక్ష చేస్తామని సంకల్పం చేయాలని పిలుపునిచ్చారు. మళ్లీ దసరా రోజు భారీ సభ పెట్టుకుందామని, మహిళా శక్తి చూపించాలని అన్నారు.

**ఆడపడుచుల కోసమే మహాశక్తి పథకం: అచ్చెన్నాయుడు:** మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రారంభంలో రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, మహానాడు సాక్షిగా చంద్రబాబునాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా భవిష్యత్ గ్యారెంటీని ప్రకటించారన్నారు. ఈ పథకాన్ని ఏపిలో ఉన్న ప్రతి ఒక్క ఇంటికీ, మహిళకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే నేడుమహాశక్తి చైతన్య రథయాత్రను ప్రారంభిం చుకుం టున్నామని తెలిపారు.

**మహిళా శక్తిని బయటకు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్, టిడిపిదే: వంగలపూడి అనిత**

మహిళా శక్తిని బయటకు తీసుకొచ్చిన ఘనత దివంగత ఎన్టీఆర్‌దే అని తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు.. ఆస్తిలో మహిళలకు సమానహక్కు కల్పించింది తెదేపానే అని అన్నారు. వైకాపా మహిళా నేతలు వారి తండ్రి ఆస్తిలో సమాన వాటా తీసుకుంటున్నారనంటే అది తెదేపా పెట్టిన భిక్షే అని అన్నారు.. తెదేపాకు ఎవరి సంక్షేమ పథకాలను కాపీ కొట్టాల్సిన అవసరం లేదన్నారు.. మహిళల స్వయం శక్తికి చంద్రబాబు ఎంతగానో కృషిచేశారని తెలిపారు.

## వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు సామాన్యం. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

**వృషభం:** గృహ సౌఖ్యం. అనుకున్న పనులు పూర్తి అవుతాయి.

**మిథునం:** ప్రతికూలతలుంటాయి. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆకస్మిక ధన యోగం.

**సింహం:** శుభ వార్తలు వింటారు. అనుకున్న పనులు సకాలంలో పూర్తి.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారులకు సమస్యలుంటాయి. చర్చలు వాయిదా.

**తుల:** తీర్థ యాత్రలు చేస్తారు. ధన వృద్ధి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సమస్యలు పరిష్కారమవుతాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** సామాన్య ధన లాభం. వ్యతిరేకతలున్నా ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కుంభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**మీనం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాకెట్ ప్రయోగాల రాచబాట..శ్రీహరికోట

## ఒకప్పుడు పౌరాణిక, చారిత్రక ప్రాధాన్యం, నేడు గ్రహాల పరిశోధన కేంద్రం



చంద్రయాన్-3 ప్రయోగ సమయాన సెల్ఫీలు తీసుకుంటున్న ఔత్సాహికులు



రాకెట్‌లో ఘన ఇంధన స్ట్రాపాన్ మోటార్లు అందుకున్న దృశ్యం



సూళ్లూరుపేట-శ్రీహరికోట మార్గంలో బారులుతీరిన వాహనాలు

**శ్రీహరికోట (తడ), జూలై 14 ప్రభాతవార్త**

**గ్రహరాశులను అధిగమించి**
**ఘనతారల పథము నుంచి**
**గగనాంతర రోదశిలో గంధర్వగోళ గతులు దాటి**
**చంద్రలోకమైనా.. దేవేంద్ర లోకమైనా....**

అంటూ చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రగోళంపైకి చకచకా చేరుకునే రోజులు వచ్చేశాయి. ఇందుకు ఎందరో మహానుభావులు కృషి చేశారు. అయితే ఎన్ని పరిశోధనలు జరిగినా ప్రపంచంలోనూ, దేశంలోనూ ఎంత శిక్షణ పొందినా చివరకు మన శాస్త్రవేత్తలు శ్రీహరికోట నుంచి మాత్రమే ఈ గ్రహాల పరిశోధనలకు రాకెట్లు ప్రయోగి స్తున్నారు. ఒకప్పుడు పురాణ ప్రసిద్ధి చెందినా, చారిత్రక ప్రాధాన్యత కలిగినా ఆ తర్వాత పెద్దపెద్ద దోమలకు, బోదకాలు వ్యాధులు సోకిన గ్రామీణులకు, ప్రపంచ జ్ఞానం తెలియని గిరిజనులకు నిలయమై ఉన్న శ్రీహరికోట నేడు అంతర్జాతీయ ప్రముఖులు,ఇంకా చెప్పాలంటే దేశ రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు తిరుగాడే నేలగా దినదినాభివృద్ధిచెందింది. ఆరు దశాబ్దాల క్రితం విక్రమ్ సారా బాయ్ అనే ఒక మహానుభావుడు ఈ శ్రీహరికోటను కనిపెట్టి ఇక్కడ రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఆయన పేరుతో ప్రస్తుతం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణానికి శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రానికి మధ్యనున్న రహదారికి విక్రమ్ సారా బాయ్ పేరే పెట్టారు. శుక్రవారం చంద్రయాన్-3 ప్రయోగ సమయాన తెల్లవారుజాము నుంచే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఈ మార్గంలో వీక్షకులు పోటెత్తారు. దీనికి ఇంత ప్రాధాన్యత పెరిగింది. ప్రస్తుతం శ్రీహరికోట ఒక విజ్ఞాన కేంద్రమే కాకుండా వినోదకేంద్రంగా, విహార కేంద్రంగా అభివృద్ధి చెందింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 వేల మందికి పైగా ఇక్కడ ఉపాధి పొందుతున్నారు.ఈ కారణంగా సమీపంలోని సూళ్లూరుపేటతో సహా పలు పట్టణాలు బాగా అభివృద్ధి చెందాయి.

**గ్రహాల పరిశోధనలకు...**

2002 సెప్టెంబర్ 5న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ సతీష్‌ధవన్ జ్ఞాపకార్థం శ్రీహరికోటకు సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్)గా నామకరణం చేశారు. అప్పటి నుంచి ప్రపంచ ప్రముఖ అంతరిక్ష ప్రయోగ కేంద్రాల్లో ఒకటిగా దినదినాభివృద్ధి చెందింది. ఇప్పటికే మూడుసార్లు చంద్ర గ్రహంపై పరిశోధనలు చేశారు. మంగళయాన్ ప్రయోగం కూడా విజయవంతంగా జరిపారు. త్వరలోనే సూర్య, శుక్రగ్రహాలపై పరిశోధనలు చేపట్టనున్నారు. అనేక అంతరిక్ష ప్రయోగాలకు ఉపకరించే వాతావరణం, ప్రాంతం ఇక్కడ ఉంది. తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన పులికాట్ సరస్సు ఉండటంతో రాకెట్ ప్రయోగ సమయాలలో ఏమైనా అవాంతరాలు జరిగినప్పటికీ జనావాసాల మీద అవి పడకుండా రక్షణ కవచంగా ఉపయోగపడుతున్నాయి. తూర్పు వైపు ప్రయోగించబడే ప్రయోగాలకు ఉపకరించే అనుకూల భూభ్రమణ దిశ, భూమధ్య రేఖకు సమీపంలో ఉండటం దీనికి మరింతసానుకూల అంశం. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సూళ్లూరుపేట పట్టణం నుంచి తూర్పుదిశగా పులికాట్ సరస్సులో కేవలం శ్రీహరికోట కోసం 20కిలోమీటర్ల రహదారి వేశారు. సుమారు 43, 360 చదరపుఎకరాలలో అంటే 175 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉన్న శ్రీహరికోట 50 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని కలిగిఉంది. ఇక్కడ రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పడిన తర్వాత అతిపెద్ద ఘన ఇంధన బూస్టర్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఘన ఇంధన ఉత్పత్తి ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పోతున్నారు. ఇప్పటికే ఇక్కడ మొదటి, రెండవ ప్రయోగవేదికలు ఉన్నాయి. ప్రారంభంలో రోహిణి అనే చిన్న రాకెట్లను విడిచిపెట్టే ప్రాంతం, అనంతరం ఎస్ఎల్‌వి, ఎఎస్ఎల్‌వి, పిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి మార్క్3, ఎల్‌విఎం3, ఎస్ఎస్ఎల్‌వి వంటి విభిన్న రాకెట్లను ఈ రెండు ప్రయోగ వేదికల నుంచి అంతరిక్షంలోకి అలవోకగా పంపిస్తున్నారు. స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను సైతం ప్రయోగించి శ్రీహరికోట దేశానికి వాణిజ్య లాభాలను కూడా అందిస్తోంది.

## రేపు 'డయల్ యువర్ ఇఒ'



**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులు ఇక్కడ సౌకర్యాలు, సమస్యలపై సూచనలు,సలహాలతోబాటు ఫిర్యాదు చేయడానికి వీలుగా ప్రతినెలానిర్వహించే 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం (రేపు) ఆదివారం ఉదయం జరుగుతుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో ఏర్పాటు చేసిన 0877-2263261 నంబర్‌కు భక్తులు ఫోన్‌చేసి నేరుగా ఇఒ ఏవి ధర్మారెడ్డికి తమ సమస్యలు తెలియజేయవచ్చు.

## అన్నప్రసాదానికి దాతలు ముందుకు రావాలని టిటిడి పిలుపు



**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ విచ్చేస్తున్న భక్తులకు నిరంతరాయంగా అక్షయపాత్రలా రుచిగా శుచిగా ఉచిత అన్నప్రసాదం వడ్డిస్తున్నారు. ఇదే తరహాలో తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న తిరుపతిలోని అన్ని ఆలయాల్లో కూడా భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయానికి విచ్చేస్తున్న భక్తులకు ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రుచికరమైన అన్నప్రసాదాలను భక్తులకు వడ్డిస్తున్నారు. ఇక్కడ భక్తుల సంఖ్య పెరగడం, టిటిడి నిధులు కేటాయించడంతో తిరుచానూరులోకూడా ఇకపై సాయంత్రం6.30గంటల నుంచి రాత్రి 9.30గంటల వరకు భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు వడ్డించే దిశగా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. రోజువారీగా తిరుచానూరులో 6వేలమంది భక్తులు ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నట్లు టిటిడి వర్గాల సమాచారం. రాత్రిపూట కూడా భక్తుల సౌకర్యార్థం ఈ ఏర్పాట్లు చేయడంతో పలువురు అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులు ప్రైవేట్ హోటళ్ళపై ఆశ్రయించాల్సిన అవసరం ఉండదు. ఇక తిరుపతి పరిసరాల్లోని శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయం,అప్పలాయగుంట ఆలయం,ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయం, నాగలాపురం ఆలయాల్లో కూడా భక్తులకు అన్నప్రసాదాలు అందించే దిశగా టిటిడి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.దాతలు కూడాఇందుకు తమవంతు సహకారం అందించాలని కోరుతున్నారు.ఇప్పటికే తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్ర సాదం భవనంలో నిత్యం నిరంతరాయంగా 1.30లక్షలమంది భక్తులకు అన్నప్ర సాదాలను వడ్డిస్తున్న విషయం విదితమే.

## నాలుగేళ్లలో ఎన్నో పాఠాలు ఇబ్బంది లేకుండా ఎగిరిన రాకెట్



**శ్రీహరికోట (తడ), జూలై 14 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అమ్ములపొదిలో ఎంతో బలశాలిగా పేరుపొందిన బాహుబలి రాకెట్ ఈ సారి ఎటువంటి ఇబ్బంది లేకుండా గగనతలంలోకి ఘనంగా దూసుకెళ్లింది. సరిగ్గా నాలుగేళ్ల క్రితం 2019 జూలై 14న అర్ధరాత్రి జిఎస్ఎల్‌వి మార్క్3 రాకెట్ ద్వారా చంద్రయాన్2 ఉపగ్రహాన్ని ప్రయోగించ తలపెట్టారు. అప్పుడు శాస్త్రవేత్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ రాకెట్ ప్రయోగం ఆఖరు క్షణంలో నిలిచి పోయింది. జిఎస్ఎల్‌వి రాకెట్లలో ఉపయోగించే క్రయోజనిక్ దశ మళ్లీ ఒడిదు డుకులకు గురైనట్లు భావించారు. అయితే గ్యాస్ లీక్ వల్లే ప్రయోగం ఆగిందని కూడా అన్నారు. అసలేం జరిగిందో తెలుసుకోవడానికి నిపుణుల కమిటీ వేశారు. మళ్లీ రాకెట్‌ను సరిచేసి జూలై 22న చంద్రయాన్-2ను ప్రయోగించారు. అప్పట్లో ఆ ప్రయోగం విజయవంతమైంది. భూకక్ష్యను దాటి చంద్ర కక్ష్యను చేరుకుంది. ఆర్బిటర్ పనిచేసినప్పటికీ చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగలేదు. ఆ రోజున ఇస్రో వర్గాలు పూర్తి నిరాశ చెందినప్పటికీ దేశ ప్రధానితో పాటు కోట్లాది ప్రజానీకం వారికి అండగా నిలిచారు. అప్పట్లో 98 శాతం ఆ ప్రయోగం విజయవంతమైనట్లు పెద్దలు ప్రకటించారు.

## చంద్రయాన్-3 ప్రయోగం పట్ల ఇస్రో బృందానికి సీఎం జగన్ అభినందనలు

విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:భారత్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ చంద్రయాన్-3 ప్రయోగం పట్ల ఇస్రో బృందానికి సీఎం జగన్ అభినందనలు తెలిపారు. శ్రీహరి కోట కేంద్రం నుంచి శుక్రవారం చంద్రయాన్3ని ప్రయోగించారు. చంద్రుని మీద అడుగుపెట్టే దిశలో మిషన్ 2019 సంవత్సరం చంద్రయాన్2 తదుపరి మిషన్‌గా బారతదేశం ఈ మూడవ మిషన్‌లో శాస్త్రవేత్తలు చంద్రునిపై ఉపరితలంపై ల్యాండర్ 'సాఫ్ట్ ల్యాండింగ్' లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.ఇది విజయవంతం కావాలన్నారు. ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్ ప్రాజెక్టు ఎల్వీఎం3ఎం4 రాకెట్‌తో అంతరిక్షంలోక ఇ వెళ్ళడం సంతోషంగా ఉందన్నారు.ఈ మిషన్ విజయవంతమైతే అటువంటి ఘనత సాధించిన అమెరికా, చైనా, మాజీ సోవియట్ యూనియన్ వంటి దేశాల క్లబ్‌లో :భారతదేశం చేరుతుందన్నారు.ఈ లక్ష్యం నేరవేరాలన్నారు.ఈదిశలో ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటారన్నారు.ఇది భారతదేశానికే కాకుండా ఏపీకి కుడా పూర్తి గర్వకారణమన్నారు.

### కియా ఇండియాకు సీఎం జగన్ అభినందన

కియా ఇండియా గత నాలుగేళ్ళలో 10లక్షల కార్లను ఉత్పత్తి చేయడంపై సీఎం జగన్ అభినందనలు తెలిపారు.స్వల్ప కాలంలోనే మిలియన్ కార్లను ఉత్పత్తి చేయడం ద్వారా కియా ఇండియా చరిత్ర సృష్టించిందన్నారు.ఇందుకు కియా ఇండియాకు హృదయ పూర్వక అభినందలంటూ ఆయన ట్విట్ చేసారు.ఏపీ ఆటోమొబైల్‌రంగం పెట్టుబడులకు అనుకూలమైన గమ్యస్థానమని ఈ మైలురాయి చాటి చెప్పిందని పేర్కొన్నార, ఈ రికార్డు ద్వారా పెట్టుబడులకు తగినట్లు ఆయా పరిశ్రమలకు పుష్కల వనరులన్న రాష్ట్రమని మరోసారి రుజువైందన్నారు.భవిష్యత్తులో కియా ఇండియా మరిన్ని విజయాలు సాధించాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.

## స్వర్ణం గెలిచిన జ్యోతి యర్రాజీకి సిఎం జగన్ అభినందన






**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ స్వర్ణం గెలిచిన జ్యోతి యర్రాజీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందనలు తెలిపారు.థాయిలాండ్ వేదికగా జరిగిన 25వ ఆసియా అథ్లెటిక్స్ చాంఫియన్ షిప్‌లో జ్యోతి 100 మీటర్లు హర్డిల్స్ స్వర్ణం సాధించింది.ఆమె విజయం పట్ల సీఎం జగన్ ట్వీటరు వేదికగా స్పందిస్తూ వైజాగ్‌కు చెందిన జ్యోతి యర్రాజీకి శుభాకాంక్షలు తెలిపారు.25వ ఆసియా అథ్లెటిక్స్ చాంఫియన్‌షిప్‌లో స్వర్ణం సాధించి ఎవరికి సాధ్యంగాని రికార్డును అందుకున్నావు.మీ ప్రదర్శనతో అందరిని గర్వపడేలా చేసారు. కంగ్రాట్స్ జ్యోతి యర్రాజీ అంటూ ట్వీట్ చేసారు.థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌లో జ్యోతి 100మీటర్లు హర్డిల్స్ ఫైనల్ రేసును 13.09 సెకనుల్లో ముగించి చాంఫియన్‌గా నిలిచింది.తదా ్వరా 50 ఏళ్ళ ఈ పోటీల చరిత్రల 100 మీటర్లు హర్డిల్స్‌లో బంగారు పతకం గెలిచిన తొలి భారతీయ అథ్లెట్‌గా జ్యోతి గుర్తింపు పొందింది. విశాఖ జిల్లాకు చెందిన జ్యోతి ఈ ప్రదర్శనతో వచ్చే నెలలో బుడాపెస్ట్‌లో జరిగే ప్రపంచ చాంఫియన్‌షిప్ పోటీలకు కుడా అర్హత సాధించింది. భువనేశ్వర్‌లోని రిలయన్స్ అథ్లెటిక్స్ హై పెర్ఫారెన్స్ సెంటర్‌లో ఇంగ్లండ్‌కు చెందిన కోచ్ జేమ్ హీలియర్ వద్ద జ్యోతి శిక్షణ తీసుకుంటుంది. గత రెండేళ్ళుగా జ్యోతి జాతీయ, అంతర్జాతీయ మీట్‌ళక్ష నిలకడగా పతకాలు సాధిస్తోంది.ఆమెను ఏపీ సీఎం జగన్ అభినందించారు.

## ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు నెలాఖరుకు పూర్తి కావాలి

### నిధులు పుష్కలంగా ఉన్నాయి... పనులు వేగవంతం చేయండి: జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యనారాయణ




శుక్రవారం ఆమదాలవలస నియోజకవర్గంపై సమీక్షిస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ

**శ్రీకాకుళం, జూలై 14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చడంలో అధికారులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు నెలాఖరు నాటికి పూర్తి కావాలని సూచించారు. నిధులు పుష్కలంగా ఉన్నాయని, పనులు వేగవంతంగా చేసి నిర్దేశించిన సమయానికి భవనాలు అప్పగించాలని గుత్తేదారులను మంత్రి ఆదేశించారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆమదాలవలస నియోజకవర్గ సమీక్ష సమావేశానికి ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యన్నారాయణ అధ్యక్షత వహించారు. వివిధ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సం బంధిత అధికారులతో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ సమీక్షిం చారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు నిధులు కేటాయిం చామని మంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇతర గ్రాంటుల కింద మంజూరైన పనులు ఇంజనీరింగ్ అధికారులు సకాలంలో పూర్తి చేసి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. శాసనస భాపతి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని ఆ దిశగా అందరూ అడుగులు వేసి ముందుకు వెళ్లాలని సూచిం చారు. పంచాయతీరాజ్‌శాఖ ద్వారా చేపడుతున్న పనులు పురోగతిపై మంత్రి సమీక్షించారు. అనంతరం గృహ, విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసా య రంగాలు, ఇతర శాఖల్లో జరు గుతున్న అభివృద్ధి పనులను అధి కారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదే శాలతో వారానికి ఒక నియోజకవర్గం చొప్పున సమీక్ష సమావేశం నిర్వహి స్తామని మంత్రి అన్నారు. ప్రతి శుక్రవారం విధిగా ఈ సమీక్ష ఉంటుందని అన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే స్పీకర్, జిల్లా కలెక్టర్‌కి తెలియజేస్తే ఎ ౕ రి ష ౕ ౭ రి ం చ ౕ డ ౕ ం జరుగుతుందన్నారు. అలాగే గడప గడపకి మన ప్రభుత్వం పనులపై సమీక్షించారు. ఎన్ఆర్‌జిఎస్ ద్వారా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆగిన పనులకు సంబంధించిన ఫైనాన్స నివేదికలు అందజేయాలన్నారు. అనంతరం విద్యుత్‌శాఖకు సం బంధించిన చేపట్టిన పనులపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్నపనులు వేగ వంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సూచించగా ఎస్ఈ రానున్న నాలు గైదురోజుల్లో పనులు పూర్తిచేయడం జరుగుతుందన్నారు.

శాసనసభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా ఆమదాలవలసను తయారు చేయుటకు అన్ని రకాల సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. అధికారులు పూర్తి స్థాయిలో సహకరిస్తే ప్రభుత్వం చేపడుతున్న ఫలాలు ప్రజలకు అందుతాయని అన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, సచివాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు పెద్దఎత్తున నిర్మిస్తున్నామని స్పీకర్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ప్రజాప్రతినిధులకు, అధికారులకు స్వాగతం పలికారు. జిల్లాలో నియోజకవర్గ పరిధిలోని సమీక్షలకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ సమావేశానికి ఇన్‌చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి మురళీకృష్ణ, శ్రీకాకు ళం రెవెన్యూ డివిజనల్ అధికారి బి.శాంతి, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, సిపిఓ లక్ష్మీప్రసన్న, ఆమదాలవలస నియోజకవర్గంలో వివిధ శాఖల మండల అధికారులు, జెడ్పీటీసీ తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కు మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ సమస్య : మంత్రి అంబటి




నువ్వు సంస్కారం గురించి మాట్లాడటమేమీటి పవన్ అంటూ వ్యాఖ్యానించారు.సంస్కారం గురించి పవన్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.

**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ బహుళ మానసిక సమస్యలతో ఇబ్బందిపడుతున్నారని ఏపీ జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. పవన్‌కు మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ సమస్య ఉందన్నారు.ఆయన ఏమీ మాట్లాడతారో ఆయనకే తెలియని చిత్ర,విచిత్ర స్వభావాలు కలిగిన వ్యక్తి అన్నారు.ఆయన ఏపీ సీఎం జగన్‌పైన, గ్రామవలంటీరు వ్యవస్థను ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.శుక్రవారం ఆయన వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంబటి పవన్ కల్యాణ్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుని పడ్డారు.పీఆర్పీలో ఉన్నప్పుడై వైఎస్సార్‌ను పంచలు ఊడదీసి కొడతానన్నారు.తెలంగాణాలో వెర్రిగా ప్రవర్తించానా న్నరు.అప్పుడే పవన్ రాజకీయాలకు పనికిరాడని ప్రజలు అనుకున్నారన్నారు.మాటపై నిలబడని మానసిక రోగి పవన్ అన్నాడు,పవన్ వ్యక్తిత్వంలో విభిన్న కొణాలు కన్పిస్తున్నాయన్నారు.అసభ్యపదజాలం వాటిన కాపులను రెచ్చగొట్టే కార్యక్రమం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారన్నారు.మిస్టర్ గాలి కల్యాణ్ వలంటీర్లపై నీ అభ్యంతరం ఏంటన్నారు. పవన్ కల్యాణ్ యాత్రలు చేయడం అలవాటు అన్నారు. వారాహి అనే అమ్మవారిని వాహనంగా పెట్టుకోవడం సరికాదన్నారు.పవన్ ది వారాహి యాత్ర కాదన్నారు.వారాహి యాత్ర చేస్తున్నాడని గుర్తు పెట్టుకోవాలన్నారు.పవన్ కల్యాణ్ గతంలో కామన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టారకు.ఇప్పుడు దుష్ట చతు ష్టయం ప్రొటెక్షన్ .ఫోర్సు పెట్టారు. చెప్పు తీసు కుని కొడతా అని బూతులు మాట్లాడిన పవన్ కల్యాణ్ సంస్కారం గురించి మాట్లాడతారా? అన్నారు. పవన్ కల్యాణ్ ఎన్ని కుట్రలు చేసినా జగన్మోహనరెడ్డికి అడుగుదూరంలోకి కూడా రాలే రన్నారు.ఆయన జీవితంలో ఎంఎల్ఏ గెలవలేరన్నారు.

## మహిళలను అగౌరవపర్చే వారెవరైనా ఉపేక్షించం: వాసిరెడ్డి పద్మ



**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలను సామాజిక మాధ్య మాల్లో అగౌవరపర్చే వారు ఎవ్వరైనా సరే సహించేది లేదని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఏపీ విమెన్స కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ హెచ్చరించారు.రాష్ట్రంలో ప్రతి శుక్రవారం మహిళా కమీషన్ స్త్రీల ఆత్మగౌరవ దినోత్సవాన్ని నిర్వ హిస్తున్నామన్నారు. సచివాల య మహిళా ఉద్యోగుల సూచనలను మహిళా కమిషన్ తీసుకుందన్నారు.మహిళల ఆత్మ గౌరవ దినోత్సవానికి మద్దతుగా సెక్రెటరియేట్‌లోని మహిళా అధికారులు, ఉద్యోగినీలు సంతకాలు చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే వ్యక్తుల విషయంలో మహిళా కమిషన్ తీవ్రంగా తీసుకుంటుందన్నారు. మహిళలను కించపర్చే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారన్నారు. మహిళలను గౌరవించలేని సమాజం అభివృద్ధి సాదించలేదన్నారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రతి పథకాన్ని మహిళల పేరు మీదనే అమలు చేస్తు న్నారన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వ దిశ యాప్ తీసుకుని వచ్చిందన్నారు.పవన్ కల్యాణ్‌కు మహిళా కమీషన్ అంటే లెక్కలేని పరిస్థితిలో ఉన్నా రన్నారు. ఆయనకు నోటీసు జారీ చేసామన్నారు. స్పందిం చకుంటే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇక మహిళలను కించపరిచే నైజమున్న పవన్ తగిన మూ ల్యం చెల్లించుకుంటార్నారు.తమపైన పవన్ కల్యాణ్ అనుచరులు జనసేన కార్యకర్తలు ట్రోల్ చేస్తున్నారన్నారు.మరి మీరు పార్టీని రద్దు చేస్తారా? అన్నారు.

## 17న శ్రీవారి ఆలయంలో 'ఆణివార ఆస్థానం'

### సాయంత్రం పుష్పపల్లకి, ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పూర్వం వార్షిక లెక్కలు నివేదించే 'సాలకట్ల ఆణివార ఆస్థానం' ఆనవాయితీగా ఆషాడమాసం దక్షిణాయనం పుణ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నిర్వహిస్తారు. ఈ ప్రాధాన్యత ఘట్టం 17వతేదీ సోమవారం గోవిందుని ఆలయంలో బంగారువాకిలిలో జరిపిస్తారు. ఆణివార ఆస్థానంకు తిరుమల ఆలయంలో ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఆరోజు ఉదయం సుప్రభాతసేవతో మేల్కొలిపే అర్చకులు ఉదయం మొదటి గంటి తరువాత విశ్వక్సేనులవారిని, ఉత్సవమూర్తులను బంగారువాకిలిలో కొలువుదీర్చుతారు. అక్కడ జీయర్లు, ఆలయ అర్చకులు, వేదపండితులు, టిటిడి అధికారులు స్వామివారికి వేదోక్తంగా ఆస్థానం నిర్వహిస్తారు. ఆనందనిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు,ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు ధరింపజేస్తారు. అనంతరం బియ్యం భిక్షగా స్వీకరించి స్వామివారికి నివేదిస్తారు.జీయరుస్వాములకు, టిటిడిఇఒకు లచ్చన అనే తాళపు గుత్తిని తగిలిస్తారు.రూపాయి దక్షిణ స్వీకరణతో ఆణివార ఆస్థానం ముగుస్తుంది. ఈ పర్వదినం సందర్భంగా ఆరోజుసాయంత్రం శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్పస్వామి సుగందసువాసనలు వెదజల్లేపుష్పాలతో రూపొందించిన పుష్పపల్లకినెక్కి ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతూభక్తులను కటాక్షిస్తారు.సోమవారం ఆలయంలో జరిగేకల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేశారు.



## రోడ్డుప్రమాద క్షతగాత్రురాలికి చంద్రబాబు పరామర్శ

### కాన్వాయ్‌లోని వాహనం ద్వారా ఆమెను ఇంటివద్ద దిగబెట్టిరావాలని సిబ్బందికి ఆదేశం

**అమరావతి, జూలై 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు మహిళలు హఠాత్తుగా రోడ్డుపై పడిపోయారు. అటుగా ప్రయాణిస్తున్న టిడిపిఅధ్యక్షుడు చంద్రబాబు గమనించి వారిని పరామర్శించారు. వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం ప్రకాశంబ్యారేజ్ వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు మహిళలు సీతానగరంలో వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న చంద్రబాబు గమనించి తన కాన్వాయ్ నుంచి దిగి ఇద్దరు మహిళలను పరామర్శించారు. వీరికి కాన్వాయ్‌లోని మెడికల్ ఆఫీసర్ ద్వారా ప్రాథమిక చికిత్స అందించారు. స్వల్పంగా గాయపడిన మహిళకు తాడేపల్లి హెల్త్ సెంటర్‌లో వైద్యంచేయించి,తన కాన్వాయ్‌లోని వాహనంద్వారా గాయపడిన మహిళలను ఆమె ఇంటివద్ద దిగబెట్టి రావాలని చంద్రబాబు తన సిబ్బందిని ఆదేశించారు.

## విజయవాడలో 28 నుంచి 30 వరకు సీ ఫుడ్ ఫెస్టివల్: మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు



**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఈ నెల28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు సీ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నామని ఏపీ మత్స్యశాఖ కమీషనర్ కన్నబాబు తెలిపారు.శుక్రవారం మీడియాకు విడుదల చేసిన సమాచారంలో ఆయన ఏపీ ఆక్వాహబ్ అన్నారు. రాష్ట్రంలో ఏటా సగటు ఒక వ్యక్తి 8 కేజీల ఫిష్ వినియోగిస్తున్నారని తెలిపారు. ఏపీలో చేపల ఉత్పత్తి ఎక్కు వగా ఉందన్నారు. అయితే వినియోగం అనుకున్న స్థాయిలో లేదన్నారు.ఆక్వా ఉత్పత్తుల వినియోగం పెంచాలనే లక్ష్యంతో సీ ఫుడ్ పెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఫిష్ ఆంధ్రా అనే బ్రాండ్‌ను మరింతగా ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.న్యూట్రిషన్ విలువలు ఎక్కువగా ఉండే ఆహారమన్నారు.అయితే అందుబాటు తక్కువగా ఉంటోందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, వినియోగదారుల్లో మరింత అవగాహన పెంచడమే ఈ ఫెస్టివల్ ఉద్దేశమన్నారు.భూమి ఆర్గానిక్స్ సంస్థ ఈ ఫుడ్ ఫెస్టివల్‌కు సహకారం అందిస్తోందన్నారు.20వేల మంది వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.ఆక్వారైతులు. సీ ఫుడ్ ప్రమోటర్స్, ప్రాసెసింగ్ ఫర్మన్స్. వినియోగదారులు వస్తారన్నారు.అన్‌లిమిటెడ్ సీ ఫుడ్ బఫే రూ.699కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీ ఫుడ్ వంటకాల పోటీలు,ఆహార నిపుణులతో సెమినార్స్., 2కే రన్ వంటి విభిన్న కార్యక్రమాలు మూడు రోజులుంటాయన్నారు. ప్రస్తుతం ఈ ఫెస్టివల్ విజయవాడ కేంద్రంగా ప్రస్తుతం నిర్వహిస్తున్నామన్నారు.ఇతర రాష్ట్రాల్లోను నిర్వహిస్తామన్నారు. వైజాగ్ వంటి ఇతర పట్టణాలు, ఇతర రాష్ట్రాల్లోను నిర్వహిస్తామన్నారు.

వార్త

మూర్ఖుని హృదయం అతని నోట్లో ఉంటుంది. వివేకి నోరు అతని హృదయంలో ఉంటుంది.

-బెంజమిన్ ఫ్రాంక్లిన్

# కాగితాల్లోనే గ్రామస్వరాజ్యం!


గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. గ్రామస్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఎందరో పెద్దలు వక్కాణించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి అనేక మార్పులు, చేర్పులు, సవరణలు చేశారు. కానీ అవన్నీ కాగితాలకే పరిమితమైపోతున్నాయి. స్థానిక సంస్థలను పటిష్టంగా తీర్చిదిద్దేందుకు పాలకులకు చేతులు రావడం లేదు. 23వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలను బదలాయించడంలో గత మూడు దశాబ్దాలుగా జరుగుతున్న జాప్యమే ఇందుకు నిదర్శనం. రాజ్యాంగంలోని 11 షెడ్యూల్డ్ అనుసరించి 29 రకాల విధులను స్థానిక సంస్థలకు బదలీ చేయాల్సి ఉండగా నేటికీ పూర్తికాలేదు. నిధులు, విధులు అనేది స్థానిక సంస్థలకు అప్పగించడంలో ఈపార్టీ,ఆపార్టీ అనికాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డారనే చెప్పొచ్చు. వాస్తవంగా పంచాయతీరాజ్ వ్యవస్థకు తొలినాళ్లలో ఎన్నో అధికారాలు, విధులు ఉండేవి. కానీ రాను రాను ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని చెప్పొచ్చు. అధికారంలో పార్టీలు మారినప్పుడు చివరకు ముఖ్యమంత్రి మారినప్పుడు కూడా పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు చేర్పులు చేయడం ఆనవాయితీగా మారిపోయింది. పంచాయతీరాజ్ వ్యవస్థనుమరింత పటిష్టంగా చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు అధికారంలో ఉన్న పాలకులు పదేపదే చెప్పుకున్నారు. ఎన్నో కమిటీలు వేశారు. ఆ కమిటీలు దేశవ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం గూర్చి స్పష్టమైన సిఫారసులు చేశారు. కానీ అవన్నీ అటకెక్కించారనే చెప్పొచ్చు. అందుకే వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడు బెట్టినవారే. తమ అధికారాలకు ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణం. అందుకే పంచాతీయరాజ్ వ్యవస్థను బలపడకుండా ఎప్పటికప్పుడు మోకాలొడ్డుతూనే ఉన్నారు. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థద్వారానే రాజకీయప్రవేశం చేసి ఉన్నతస్థాయికి చేరిన కొందరు నాయకులు కూడా పంచాయతీలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం. స్థానిక సంస్థలు అనేవి ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కావు. దాదాపు రెండువేల సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందు గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. ఆ గ్రామ సభల నిర్ణయాలనే అమలుచేసేవారు. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో భారత్‌లో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తిని కల్పించారు. ఆ తర్వాత మొదటి పంచవర్షప్రణాళిక నుండి ఎన్నో కమిటీలు, అధ్యయనాలు జరిగాయి. అన్ని కమిటీలు గ్రామ అభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారాలు, స్వేచ్ఛ స్థానికసంస్థలకు ఉండాలని అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని తదితర స్పష్టమైన సూచనలు చేసింది. ఆ సూచనల మేరకు మొదట రాజస్థాన్ ఆ తర్వాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు.1964లో గ్రామపంచాయతీ చట్టం తీసుకొచ్చారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలనే ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే 30వ తేదీ నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టప్రకారం ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టి ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎంపిటీసీలు, జెడ్పీటీసీలు అని కొత్త పదం సృష్టించారు. ఒకపక్క వార్డుమెంబర్లు, సర్పంచ్‌లు, మండలాధ్యక్షులు ఉండగా వీరు ఎవరికి ప్రాధాన్యత వహిస్తారో, అసలువారు ఏం చేయాలో ప్రజలకే కాదు ఇప్పటికీ వారికి కూడా తెలియకుండాపోయింది. ఇన్ని చట్టాలు, సవరణలు వస్తున్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, తదితర కమిటీలను పంచాయతీలకు సమాంతరంగా ఏర్పాటుచేసి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వాలంటర్ల వ్యవస్థను ప్రవేశపెట్టడంతో అసలు సర్పంచ్‌ల ఉనికికూడా ప్రశ్నార్థకంగా మారిపోయింది. గ్రామాభివృద్ధికి సంబంధించిన అనేక పథకాలు వారి ప్రమేయం లేకుండానే జరిగిపోతున్నాయి.ఇదంతా ఒక ఎత్తైతే ఇప్పుడు కొత్తగానిధులు విడుదల చేయకుండానే పనులు పూర్తి చేయాలని ఒత్తిడిలు పెంచారు.ఒత్తిడులు తట్టుకోలేక అప్పుతెచ్చి పనులు పూర్తి చేసిన సర్పంచుల్లో కొందరు పడుతున్న బాధలు వర్ణనాతీతం. కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థంచేసుకోవచ్చు. నిధులు సమకూర్చుకునేందుకు వనరులు ఏర్పాటు చేయడంతోపాటు సంపూర్ణ అధికారాలతో స్వతంత్రంగా వ్యవహరించే రీతిలో చట్టాన్ని అమలు చేసి నప్పుడే గాంధీజీ ప్రవచించిన గ్రామస్వరాజ్యం సాధించగలుగుతాం.

మతానికి సామాజిక చట్టాలను శాసించే అధికారం లేదు. మతం తన పరిధిని అతిక్రమించకూడదు.



స్వామి వివేకానంద

సంపన్నమైన హృదయం లేనప్పుడు ఎంత సంపద ఉన్నప్పటికి అది వికారమైన బిచ్చగాడిలా కన్పిస్తుంది.



ఎమర్సన్

## ప్రజావాక్కు

### చర్యలేవి?

**తాజాగా** రాష్ట్ర బిజెపి అధ్యక్షపదవి చేపట్టిన పురందేశ్వరి రాష్ట్ర ప్రభుత్వంపైపలుఅవినీతి ఆరోపణలుచేశారు.ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన బిజెపి జాతీయఅధ్యక్షుడు జెపినడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా రాష్ట్ర ప్రభుత్వంపై పలు అవినీతి ఆరోపణలు చేశారు. రాష్ట్రపాలనలో భారీ అవినీతి చోటు చేసుకుంటున్న వైనాలు నిత్యం దినపత్రికల్లో కూడా వస్తున్నాయి. అవినీతి పరులను వదిలిపెట్టేది లేదని ప్రధానమంత్రి తరుచూ పలు వేదికలపై నుంచి గంభీరమైన ఉపన్యాసాలు ఇస్తున్నారు. మరికేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపివారు తాము చేస్తున్న ఆరోపణలపై కేంద్రదర్యాప్తు సంస్థల చేత విచారణ జరిపించవచ్చు కదా? అదివారి బాధ్యత కూడా! కేంద్రం వివిధ గ్రాంట్ల కిందఇస్తున్ననిధులను కూడా రాష్ట్రప్రభుత్వం దారి మళ్లిస్తున్నా కేంద్ర మంత్రులు పట్టించుకోవడం లేదు. స్థూలంగా ప్రజలకు అర్థమవుతున్నదేమంటే కేంద్ర పెద్దల ఆశీస్సులతోనే రాష్ట్ర ప్రభుత్వం ఆడింది ఆట పాటింది పాటగా పాలన సాగుతోంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### సంక్షేమ తాయిలాలు

**ఎన్నికలు** వచ్చిన ప్రతీసారి అన్ని పార్టీలు పోటాపోటీగా గృహిణులకు ఫ్రీగా డబ్బులు ఇస్తాం, గ్యాస్ సిలిండర్ ఇస్తాం లాంటి అనేక సంక్షేమ తాయిలాలను ప్రకటిస్తుంటాయి. ఈ సంక్షేమ పథకాలపై పెట్టే ఖర్చు, మౌలిక సదుపాయాలపై పెట్టి ఉంటే మనదేశం ఎప్పుడో అభివృద్ధి చెందేది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అన్ని ఎన్నికల్లో అన్ని పార్టీలు సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశాయి.కానీ మౌలిక సదుపాయాల గురించి ప్రచారం చేయలేదు. సంక్షేమ పథకాల వల్ల తాత్కాలిక అభివృద్ధి మాత్రమే జరుగుతుంది.మౌలిక సదుపాయాలవల్ల దీర్ఘకాలిక అభివృద్ధిజరుగుతుంది. ప్రభుత్వం సంక్షేమంపైన చేసే ప్రతి రూపాయిని కూడా పన్నుల రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తుంది అని ఓటర్లు గమనించాలి.

-పాలెగార్ శ్రీరాములనాయుడు,కర్నూలు

### ఫోన్‌పే చెల్లింపులు

ప్రజలు ఫోన్‌పే ద్వారా కేవలం వ్యాపార రంగంలో ఎక్కువగా వినియోగిస్తున్నారు. ప్రభుత్వ చెల్లింపులకు కూడా బిల్లులు చెల్లించడం, ఫీజులు చెల్లించడం, బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్‌వంటి అన్ని ప్రభుత్వం కార్యక్రమాలలో ఈ విధానం పెట్టాలి. బస్ టికెట్ కోసం ఫోన్‌పే విధానం ఉండాలి. విద్యవైద్యసంస్థలలో కూడా ఉండాలి.

-డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఇన్ని సమాంతర వ్యవస్థలు అవసరమా?

**ప్రజల** వద్దకే పాలనలో భాగంగా గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చామని పాలకులు చెబుతున్నారు. అలాగే పట్టణాల్లో, నగరాల్లో కూడా వార్డ్ సచివాలయాలు ఏర్పాటు చేశారు. ఈ వ్యవస్థ అందుబాటులో ఉండగా ఇంకా వలంటీర్ల అవసరం ఏముంది? వృద్ధుల పెన్షన్ చెల్లింపు గ్రామసచివాలయం దగ్గర నిర్వహించవచ్చు. ఇంతకన్నా వలంటీర్లు అందిస్తున్న సేవలు ఏమున్నాయి?ఏదైనాఉంటే అదిసచివాలయ సిబ్బంది చేయొచ్చు కదా. అంతగా అవసరం అనుకుంటే ఒక సచివాలయానికి ఒక వలంటీర్‌ను నియమిస్తే సరిపోతుంది?ఈవలంటీర్లు ప్రభుత్వానికి అదనపుభారమే కాకుండా అసలు వారు ఎవరికీ జవాబుదారీ కాదు. వారిలో కొన్ని అసాంఘిక శక్తులు చొరబడి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తున్నారు. వారిని రాజకీయ అవసరాలకు వాడుకుందామనుకోవడం సరికాదు.వలం టీర్లకు ఇచ్చేవేతనంతో ప్రత్యేక ఉపాధ్యాయులను నియమిస్తే పేదకుటుంబాల వారి పిల్లలకునాణ్యమైన విద్య బోధించవచ్చు.

-జి. కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రమాదాల నివారణకు చర్యలేవి?

**తరుచుగా** జరుగుతున్న రైలు ప్రమాదాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి.అత్యవసర పనులపై సుదూరప్రాంతాలకు వెళ్లే వారు ప్రాణాలకు తెగించి జనరల్‌బోగీల్లో రైలు ప్రయాణం చేస్తున్నారు. ఇటీవల ఒడిశాలోని బాలాసోర్‌లో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి, భువనగిరి సమీపంలో ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ రైలులోమంటలు చెలరేగడానికి,భద్రతాలోపానికి తోడు మానవ తప్పిదాలే కారణం అంటూ నిపుణుల కమిటీ తేల్చింది. రెండూ ఎక్స్‌ప్రెస్‌రైళ్లే. రెండింటిలో కూడా రైల్వేభద్రత సెస్‌ను వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ భద్రతా ప్రమాణాలు అంతంత మాత్రంగాఉన్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రైల్వే ప్రొటెక్షన్‌ఫోర్స్ పోలీసులు భద్రతా ప్రమాణాలు పాటించబడుతున్నాయోలేదో గట్టిగా పర్యవేక్షించడం లేదన్న ఫిర్యాదులు వచ్చాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### అంతిమతీర్పు ఇచ్చేది ప్రజలే

గుజరాత్‌రాష్ట్రం మోడీ,షాల స్వస్థలం. అక్కడి ప్రజలేకాదు పోలీసు విభాగం, న్యాయవ్యవస్థ, అధికార యంత్రాంగం మొత్తం అంతా వారిద్దరి చేతుల్లోనే ఉంటుంది. పనిచేసే వారందరు వారి మనుషులే ఉంటారు. వీరిని అభిమానించే వారేఉంటారు. మోడీ, షాలు చెప్పినట్లే చేస్తారు. గుజరాత్ హైకోర్టులో రాహుల్‌గాంధీకి అనుకూలంగా తీర్పు వస్తుందని ఏఒక్కరుఅనుకోరు. ఈ తీర్పు ముందు ఊహించినదే.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ధరల జోరుతో బతుకు బేజారు!

**ధరలను అదుపు చేసేందుకు నల్లబజారుకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే నిత్యావసర చట్టాలను తీసుకొచ్చారు. ఇలాంటి ఎన్నోచర్యలు తీసుకోవడమేకాక, తమ ఉత్పత్తులను రైతులే నేరుగా అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతుబజారు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇవేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. రైతుబజారులను దళారులే ఆక్రమించుకున్నారు. ధరలు పెరగడంలో తిలాపాపం తలాపిడికెడు ఉన్నట్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భాగస్వాములే. ప్రజలు మోయలేని విధంగా విధిస్తున్న పన్నులభారం కూడా ఈ ధరలు పెరగడానికి ఒక కారణం. ప్రజల కొనుగోలుశక్తిని దృష్టిలో ఉంచుకొని అవగాహన చేసుకొని వ్యవహరించినప్పుడే అది ప్రజాప్రభుత్వం అవుతుంది. అటువంటివారే ప్రజానాయకులు అవుతారు. లేకపోతే ప్రజాసంక్షేమం చట్టబండలు కాకతప్పదు. ఇప్పటికైనా అరుపులు, కేకలు, హెచ్చరికలు తగ్గించి చేతల్లో చూపుతారని ఆశిద్దాం.**

దామెర్ల సాయిబాబ

'దగ్గరకు వస్తే చస్తావ్, లేస్తే బతకవు' అంటూ దారినపోయేవారందరిని బెదిరిస్తూ వెనకటికి ఒకాయన కాలం గడుపుకునేవారట. ఒకనాడు ఒకవ్యక్తి ధైర్యం చేసి ఆయన దగ్గరకువెళ్లి లేచి నిలబడు, ఏం చేస్తావో చేయి అన్నాడట. తీరా చూస్తే ఆయనకు రెండు కాళ్లు లేవట. ఆ విషయం అందరికి తెలిసిపోవడంతో తమను ఇంతకాలం ఊరికే అలా బెదిరించాడని, దీంతో తమ భయమంతా ఒట్టి భ్రమే అనితేలిపోయింది. ఆ తర్వాత ఆయన మాటను కానీ, ఆయనను కానీ పట్టించుకునేవారే లేకుండాపోయారు అలావుంది పాలకుల వ్యవహారశైలి. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, ఎస్మాచట్టాన్ని ప్రయోగించి కటకటాల్లోకి పంపుతాం అంటూ ఉత్తరకుమార ప్రగల్భాలు పలుకుతున్న పాలక పెద్దలను చూసి సామాన్యుడు సైతం ముక్కున వేలేసుకుంటున్నాడు. ఇప్పుడే కాదు అధికారంలో ఏపార్టీ ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని చెప్పడం, అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్‌మార్కెటీర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా అక్రమార్కులు గడగడలాడే సందర్భాలు లేకపోలేదు. వరంగల్ జిల్లాలో గతంలో పనిచేసిన ఒక జాయింట్ కలెక్టర్ ఆనాడు నల్లబజారుదారుల గుండెల్లో నిద్రపోయేవాడు. ఆయన పేరుచెబితే చాలు బ్లాక్‌మార్కెటీర్లు గడగడలాడేవారు. చిన్న పిల్లలకు అవసరమయ్యే పాలపొడిని ఒక బడావ్యాపారి అప్పట్లో బ్లాక్‌చేసి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా రేటు పెంచి అమ్ముకుంటుంటే జాయింట్ కలెక్టర్ స్వయంగా సిబ్బందితో రైడ్ చేసి పట్టుకోవడమే కాదు పాలడబ్బాలు ఆ బడావ్యాపారి నెత్తిన పెట్టించిన్యాయస్థానం వరకు నడిపించుకు తీసుకువెళ్లారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో రాష్ట్రవ్యాప్తంగా కూడా జరిగాయి. వాటి గురించి కథలుకథలుగా చెప్పుకునేవారు.నల్లబజారుదారుల గుండెల్లో కొందరు అధికారులు నిద్రపోయేవారు. అలాంటి అధికారుల పేర్లు చెబితేనే బ్లాక్‌మార్కెటరీలు వణికిపోయేవారు. ప్రస్తుతం అలాంటి అధికారులు లేరని కాదు.కానీ వారి విధులను స్వేచ్ఛగా చేయనివ్వడం లేదు. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయజోక్యం,తమ సిఫార్సులకు, ఒత్తిళ్లకు లొంగని సమర్థులను బదలీవేటుతో శంకరగిరిమాన్యాలు పట్టిస్తున్నారు. ఈనల్లబజారు వ్యాపారులు కూడా తమకు అడ్డువచ్చే అధికారులను బదలీచేయించి తమకు అన్నివిధాలా అనుకూలంగా ఉండే ఇష్టులైన వారికి పోస్టింగ్‌లు చేయించుకోగలుగుతున్నారు. రాజకీయ సిఫారసులు లేకుండా పోస్టింగ్‌లు రాని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఇది ఇప్పటికిప్పుడు ప్రారంభం కాకపోయినా రెండు,మూడు దశాబ్దాలుగా జరుగుతున్నా ప్రస్తుతం తారాస్థాయికి చేరిపోయిందనే చెప్పొచ్చు.అందుకే పాలకుల అరుపులు తప్ప చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. హెచ్చరికలే తప్పఆచరణ లేకుండాపోతున్నది. గతంలో ఉన్న భయభక్తులు నేడు కన్పించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరుపెద్దలు, మరికొందరు అక్రమవ్యాపారులతో మమేకంకావడమే. వారి అండదండలతో ఈ అక్రమవ్యాపారస్తులు విజృంభిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులే కుటుంబ సభ్యులపేరుతో వ్యాపారాలుచేస్తున్నవారు కూడాఉన్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు.కానీ ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్న విషయం. రాజకీయమే వ్యాపకంగా జీవించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది.డబ్బే సంపాదన ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలానే రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పకతప్పదు. పెట్టుబడి, సంపాదన, తిరిగి పెట్టుబడిగా రాజకీయం ఒక విషవలయంగా మారింది. దీంతో కొందరు బడావ్యాపారులతో మరికొందరు రాజకీయనాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించక తప్పడంలేదు. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీచేయలేవనే ధీమా అక్రమవ్యాపారుల్లో పెరిగిపోయింది.ధరలు పెరగడానికి ఇదో ముఖ్యకారణం. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం ఉందనేది నిర్వివాదం. సరుకులు రహస్యంగా నిల్వచేసి, కృత్రిమ కొరత సృష్టించి ధరలను ఇష్టానుసారంగా పెంచడం పరిపాటిగా వస్తున్నది. రైతులవద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పెరగకపోగా తగ్గించే ప్రయత్నం చేస్తారు.రైతులు అందరూ తమ ఉత్పత్తులను అమ్ముకున్న తర్వాత గోదాములకు చేర్చుకున్న పిదపనే ఈ ధరలు పెంచే కార్యక్రమం ఆరంభమవుతుంది. కొరత ఎంతగా సృష్టించుకోగలిగితే అంతగా ధరలు పెంచుకోవచ్చనే వ్యూహంతో పావులు కదుపుతున్నారు. బియ్యం, నూనెలు, కందిపప్పు, పెసర లాంటి పప్పుదినుసులు రైతులవద్ద సేకరించిన ధరలకు వినియోగదారులకు విక్రయించిన ధరలకు తేడాను పరిశీలిస్తే ఒక్క యేడాదిలోనే వేలాది కోట్లరూపా యలు ఉంటున్నది. ఈ విషయం పాలకులకు కూడా తెలియందికాదు. అప్పుడప్పుడు ప్రజలకోసం వ్యాపారస్తులను హెచ్చరిస్తూ ప్రకటనలు చేస్తున్నారే తప్ప మరేమీకాదు. ఆ లాబీ పవర్ అలాంటిది. ప్రస్తుతం కనీవిని ఎరుగనిరీతిలో పెరిగిన టమోటధరను పరిశీలిస్తే ఎన్నోవిస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. మార్కెట్లో ప్రస్తుతం కిలో టమోట వంద నుండి రెండు వందల రూపాయలకుపైగా అమ్ముకుంటున్నా వాస్తవంగా రైతుల వద్ద కొనుగోలు చేస్తున్న ధర నలభై రూపాయలు మించి ఉండడం లేదు. ఉల్లిధరను తీసుకోండి ప్రపంచవ్యాప్తంగా కన్నీరు పెట్టిస్తున్నది. కానీ మనదేశంలో పండించిన పంటకు ధరలేక మహారాష్ట్రలో రైతులు రోడ్లపై పారబోస్తున్నారు. ఆసియాలోనే అతిపెద్ద ఉల్లివ్యాపార కేంద్రంగా పేరున్న నాసిక్ ప్రాంతంలో కిలో ధర రూపాయినుండి మూడు రూపాయలవరకు పలుకుతుంది. సోలాపూర్‌లో రాజేంద్రచౌహాన్ అనే రైతు 512కిలోల ఉల్లిని మార్కెట్‌లో విక్రయించగా ఆయనచేతికి కేవలం రెండు రూపాయల నలభై తొమ్మిది పైసలుమాత్రమే వచ్చాయి.రవాణా, కూలీ, తూకం వేసిన ఖర్చులు,మార్కెట్ కమిషన్‌లు పోను ఆయనకు పదిహేను రోజుల తర్వాత చెల్లించే విధంగా ఆ వ్యాపారి రెండు రూపాయలకు చెక్ ఇచ్చాడు.ఇదొక ఉదాహరణ మాత్రమే. ప్రతిపంట విషయంలోనూ ఇదేపరిస్థితి.బియ్యాన్నే తీసుకోండి తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా వరిపంట అదనంగా సాగు అవడం, దిగుబడులు కూడా అలాగే వచ్చాయి. ఇప్పుడు బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వాస్తవంగా చూస్తే ఇటు ధరలను అదుపు చేసి రైతులకు గిట్టుబాటు ధర అందించి, మరొకపక్క పేదబడుగు వర్గాలకు సబ్సిడీతో నిత్యావసర వస్తువులను అందించే రేషనింగ్ పద్ధతిని మన పెద్దలు ఏనాడో ప్రవేశపెట్టారు.1965లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) ఏర్పాటుచేశారు.మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు ఆ రైతులు నష్టపోకుండా వారి వద్దనుంచి ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధరకు ఎఫ్‌సిఐ కొనుగోలు చేస్తుంది. మిల్లర్లు కొనుగోలు చేసిన ధాన్యంలో కూడా కొంత శాతంవిధిగా ఎఫ్‌సిఐకి ప్రభుత్వం ప్రకటించిన ధరకు 'లెవీ'గా ఇవ్వాల్సిందిగా నిబంధన విధించారు. అలా ఉత్పత్తిదారులు నష్టపోకుండా వినియోగదారులకు భారం పడకుండా ధరలను అదుపులో ఉంచేందుకు, ఇంకొకపక్క పేద, బడుగు,బలహీనవర్గాలకు సబ్సిడీ కింద అందించే కార్యక్ర మంలో ఎఫ్‌సిఐ కీలకపాత్ర వహించింది. అలాగే ధరలను అదుపు చేసేందుకు నల్లబజారుకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే నిత్యావసర చట్టాలను తీసుకొచ్చారు. ఇలాంటి ఎన్నోచర్యలు తీసుకోవడమేకాక, తమ ఉత్పత్తులను రైతులే నేరుగా అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతు బజారు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇవేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. రైతుబజారులను దళారులే ఆక్రమించుకున్నారు. ధరలు పెరగడంలో తిలాపాపం తలాపిడికెడు ఉన్నట్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భాగస్వాములే. ప్రజలు మోయలేని విధంగా విధిస్తున్న పన్నులభారం కూడా ఈ ధరలు పెరగడానికి ఒక కారణం. ప్రజల కొనుగోలుశక్తిని దృష్టిలో ఉంచుకొని అవగాహన చేసుకొని వ్యవహరించినప్పుడే అది ప్రజాప్రభుత్వం అవుతుంది. అటువంటి వారే ప్రజానాయకులవుతారు. లేకపోతే ప్రజాసంక్షేమం చట్టుబండలు కాకతప్పదు. ఇప్పటికైనా అరుపులు, కేకలు, హెచ్చరికలు తగ్గించి చేతల్లో చూపుతారని ఆశిద్దాం. ●

## ఒక్క మాట

# స్వయంకృతాపరాధాలే వైపరీత్యాలకు మూలం

పిట్టల రవిబాబు

అక్రమ కట్టడాలను ప్రకృతి ఎప్పుడూ ఉపేక్షించదు. ఖచ్చితంగా ఏదో ఒక రోజు శాసిస్తూనే ఉంటుంది. గుణపాఠం చెబుతూనే ఉంటుంది. అరుణాచల్‌ప్రదేశ్ వరదలు, సిక్కిం వరదలు, ఉత్తరాఖండ్ వరదలు, మునుపటి హైదరాబాద్ వరదల తాకిడికి జరిగిన దుష్పరిణామాలు ఒక ఉదాహరణ. అరుణాచల్‌ప్రదేశ్ వరదలు జూన్ 24 నుండి ఇప్పటివరకు దాదాపుగా 50కిపైగా కొండచరియలు విరిగిపడ్డాయి. 30కిపైగా అకస్మాత్తుగా వరదలు వస్తున్నాయి. అదే విధంగా కుండపోత వర్షాలు,100కుపైగా మానవ నష్టం అదేవిధంగా పెంపుడుజంతువులు అటవీ జంతువులు నీటిలో ప్రాణాలు వదిలాయి. అనేక కోట్లరూపాయల ఆస్తి నష్టంజరిగింది. ఇది గతకొన్ని దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా కూడా జరుగుతున్న ప్రకృతి ప్రళయ విలయతాండవం. ప్రకృతికి విరుద్ధంగా తీసుకునే మానవ చర్యలే ఈ ప్రకృతి వికృత వైపరీత్యాలకు కారణం. మానవ స్వయం కృతాపరాధం వల్ల జీవ మనుగడను మానవ మనుగడను ఏదో ఒక రూపంలో ప్రకృతి శాసిస్తూనే ఉంటుంది. ఉత్తరభారతదేశం, దక్షిణభారతదేశం, అమెరికాలే అనేకాదు ప్రపంచవ్యాప్తంగా వరదలకు కారణం మానవుని స్వార్థపూరిత ప్రకృతి వ్యతిరేక కార్యకలాపాలే అందుకు ఆ అక్రమ కట్టడ నిర్మాణాలు వరదల ప్రవాహ వేగానికి కొట్టుకొనిపోయిన వైన్యం. ప్రకృతి ధర్మానికి మానవుడు వ్యతిరేకంగా వెళ్లినట్లయితే ఏ రకమైన సమస్యలను ఎదుర్కొంటాడో అరుణాచల్‌ప్రదేశ్ ఒక మంచి ఉదాహరణ. ప్రకృతి తన ధర్మాన్ని పాటిస్తూ ఈ భూమి మీద ఉన్న సమస్త జీవరాశులను సమానంగా జీవించేలాతన విధులను నిర్వర్తిస్తుంది. ఈ ప్రకృతి ధర్మాలను లెక్క చేయకుండా మానవుడుమధ్యలో ప్రవేశించి ఆ ధర్మాలను




కాలరాస్తూ ప్రకృతికి వ్యతిరేకంగా తనకు అనుకూలమైన కృత్రిమ వాతావరణాన్ని సృష్టించుకుంటున్నాడు. ఈ తరుణంలో ప్రకృతికి మానవునికి మధ్య అనేక సమస్యలు చోటు చేసుకుంటున్నాయి. ఆ సమస్యలకు మానవుడు కారణమై మిగతా జీవులను కూడా కోల్పోయే పరిస్థితులను కల్పిస్తున్నాడు. తమ ధర్మాన్ని మళ్లీ నిలబెట్టుకునేందుకు తమ ధర్మాన్ని కొనసాగించేందుకు ప్రకృతి, పర్యావరణం సమతుల్యం చేసుకోవడానికి చర్యలను చేపట్టుకుంది. అందులోని భాగమే ఈ రకమైన మార్పులనే ప్రకృతి వైపరీత్యాలుగా మనం భావించాలి. ఈ వరదలు రావడానికి ముఖ్యకారణం అడవుల నరికివేత. రెండో కారణంమానవ అక్రమ అశాస్త్రీయ నిర్మాణాలు.నీటికి సరైన దారిని వదలకుండా చేపట్టే ఇళ్లనిర్మాణాలు వరదలకు ఆ తర్వాత ఇల్లు కొట్టుకుపోవడానికి కారణాలు. వాతావరణ మార్పులతో వచ్చే అతివృష్టి వర్షపాతం.స్వార్థపూరిత మానవాపరాధకృతం మార్పుచెందిన వాతావరణంతో వచ్చిన అధికవర్షపాతం అదే కుంభవృష్టి. ఓవైపు భూమిపైన వాతావరణ మార్పులవల్లవచ్చిన అకాల కుంభవృష్టి. ఇప్పటికైనా మనుషులు గుణపాఠం తెచ్చుకొని తమ ఉనికికోల్పోకుండా ప్రకృతికి విరుద్ధంగా నడవకుండా ప్రకృతికి సయోధ్యగా ప్రకృతి నీడలో శరణుగాబతకాలని లేదంటే మేధావినని అన్నినాకే తెలుసుఅని విర్రవీగితే ఇలాంటి పర్యవసానాలను చవిచూడకతప్పదు. ఈ రకమైన ప్రకృతివైపరీత్యాలు ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా చూస్తూనే ఉన్నాం. దీనికి మానవ స్వయం కృతాపరాధమే కారణం. ప్రకృతి రక్షణకులోబడి మానవ కార్యకలాపాలు జరగాలని, ఇకమనుంచి అయినా వాటిని దృష్టిలో పెట్టుకుని ముందుకు అడుగులు వేయాల్సి ఉంటుంది. ●

# వలంటీర్ వ్యవస్థకు అసలు చట్టబద్ధత ఉందా?

ముత్తిరెడ్డి రవికృష్ణ

నాలుగేళ్లుగా పనిచేస్తున్న వలంటీర్ల వ్యవస్థపై ఇప్పుడు సర్వత్రా చర్చ కొనసాగుతుంది. అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ వలంటీర్ల వ్యవస్థ ద్వారా సమాంతర రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి యాభై కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి పౌరసేవల వరకూ బాధ్యతలను వారికి అప్పగించారు. సొంత పార్టీ ప్రజాప్రతినిధులను సైతం నిమిత్తమాత్రులుగా మార్చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుండడంతో అదో పవర్ ఫుల్ వ్యవస్థగా మారిపోయింది. అందుకే వ్యవస్థలను ప్రశ్నించడానికి ప్రతిఒక్కరూ భయపడుతున్నారు. ఇటువంటి సమయంలో ఈ తేనెతుట్టను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కదిలించారు. రెండో విడత వారాహీ విజయయాత్ర మొదలు పెట్టిన జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాన్ వలంటీర్‌పై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఏలూరులో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఎపిలో మానవ అక్రమ రవాణాకు వలంటీర్లు కారణమవుతున్నారనిచేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. రాష్ట్రంలో ఇప్పటికి 18 వేల మంది మహిళల మిస్సింగ్‌కు వలంటీర్లు కారణమనేలా పవన్ వ్యాఖ్యానించారు. వలంటీర్లపై ఇంతటిస్థాయి ఆరోపణలు చేసిన పవన్ ఈ విషయంపై కేంద్ర నిఘావర్గాల నుంచి తనకు సమాచారం ఉందని, దీని వెనుక వైసీపీ పెద్దల హస్తం కూడా ఉందని చేసిన వ్యాఖ్యలు ఇటు వలంటీర్లలో, అటు వైసీపీలో తీవ్ర కలకలం రేపాయి. అయితే ఇందులో వాస్తవాలు ఎంతవరకు అన్నది పక్కనపెడితే రాష్ట్రవ్యాప్తంగా వలంటీరు వ్యవస్థపై చర్చకు పవన్ కారణమయ్యాడు.అసలు వలంటీరు ఎవరు? వారి విధులు ఏమిటి?ప్రజల వ్యక్తిగత డేటా వారి వద్ద ఎందుకు ఉంటోంది? పవన్ చేసిన వ్యాఖ్యల్లో నిజమెంత? వలంటీర్ వ్యవస్థకు ఉన్న నిబద్ధత ఎంత? అన్నదానిపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా చర్చ జరుగుతోంది. నిజానికి ఎపి వ్యాప్తంగా ఉన్న వలంటీర్ల వద్ద నిజంగానే ప్రతి ఇంటికి సంబంధించిన వ్యక్తిగత సమాచారం మొత్తం ఉంటుంది. ఒక ఇంట్లో ఎంత మంది ఉన్నారు. వారేం చేస్తారు? ఆదాయం ఎంత? యువతీయువకులు ఎంతమంది? వారేం చదువుతున్నారు? ఎక్కడ ఉన్నారు? ఇంట్లో వితంతువులు ఉన్నారా? వారికి ఆదాయం ఉందా? ఎవరిపై ఆధారపడి జీవిస్తున్నారు? ఆస్తులు,అప్పులు, బ్యాంకు వివరాలు ఇలా ఒకటేమిటి ప్రతి మనిషికి సంబంధించి ప్రతి సమాచారం ఒక్క క్లిక్‌తో వాళ్ల కళ్లకి కనిపిస్తున్నది. మరి ఈ ప్రజల వ్యక్తిగత సమాచారం సంఘవిద్రోహశక్తులకు చేరకుండా రాష్ట్రప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుందా? రాష్ట్ర ప్రజల వ్యక్తిగత సమాచారానికి ప్రభుత్వం భద్రత కల్పించిందా? అనే విషయంపై ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. పవన్ చేసిన వ్యాఖ్యలకు ఆధారాలు కావాలని అడిగే హక్కు ప్రభుత్వానికి ఎంత ఉందో వాలంటీర్ల వద్ద సమా



చారానికి మేము కల్పించిన భద్రత ఇదని ప్రభుత్వం ముందుగా చెప్పాలి.ఉద్యోగులు, వలంటీర్లు ఎంతమాత్రం ఒకటికాదు. ప్రభుత్వ ఉద్యోగులకు, వలంటీర్లకు నక్కకూ నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. అందులో సందేహం లేదు. ఎందుకంటే ఉద్యోగులు రాజ్యాంగ వ్యవస్థకు చెందిన వారు. వలంటీర్లు జగన్ సొంత వ్యవస్థకు చెందినవ్యక్తులు వీరి నియామకాలకు ఎటువంటి నిబంధనలూ లేవు. అదే ప్రభుత్వ ఉద్యోగులైతే రాతపరీక్షలో ఉత్తీర్ణులు కావాలి.ఇంటర్వ్యూను ఎదుర్కొని అందులో సెలెక్ట్ కావాలి. అదే వలంటీర్లకు అయితే ఎలాంటి పరీక్షలూ లేవు. ఇంటర్వ్యూలు అసలే ఉండవు.వారికి ఉండాల్సిన అర్హత వైసీపీనేతల ఆమోదం. ఆపార్టీ కార్యకర్త అన్న ముద్ర. వలంటీర్ అనే వ్యక్తికి ఎలాంటి బాధ్యతా లేదు. అంతకు మించి అధికారం లేదు. అది ఏమాత్రం చట్టబద్ధత లేని వ్యవస్థ. వారు ఉద్యోగులు కాదని ప్రభుత్వమే నేరుగా చెబుతోంది. వారు సేవకులని చెబుతున్నారు. మరి ప్రభుత్వం వద్దేఉండాల్సిన రహస్య ప్రజల డేటా వారికి ఎలా ఇస్తున్నారు అన్నదే ఇక్కడ ప్రధానప్రశ్న. ప్రతియాభై ఇళ్లకు ఓ వలంటీర్‌ను ప్రభుత్వం రాగానే ఏర్పాటు చేశారు. ఒక్కో వలంటీర్‌కు రూ. ఐదువేలు చొప్పున నెలకు ఇస్తున్నారు. వారిలో 90 శాతం మంది పార్టీ కార్యకర్తలేనని మొదట్లో వలంటీర్ నియామక ప్రక్రియను చూసుకున్న విజయసాయిరెడ్డి ప్రకటించారు. అయితే ఎవరు చెప్పినా చెప్పకపోయినా వలంటీర్లు ప్రతీ సందర్భంలోనూ వైఎస్‌ఆర్‌సీపీకి ప్రచారకర్తలుగా ఉన్నారన్నది ప్రజలందరికీ తెలిసిన విషయం. ఎన్నికలు వచ్చినప్పుడు లేదా సిఎం బహిరంగ సభ పెట్టినప్పుడు ఓటర్లను, ప్రజలను సమీకరించడం కూడా వలంటీర్లు చేస్తున్నారు. వైసీపీ సభకు లేదా ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసే సభలకుతమ పరిధిలో లబ్ధిదారులు రాకపోతే వారి పథకాలను కట్‌చేసే అధికారం వలంటీర్‌కు ఉంది. అలాగే పథకాలకు లబ్ధిదారుల్ని సిఫారసు కూడా చేయవచ్చు. ఇదే వలంటీర్ అంటే. నిజానికి వలంటీర్‌కు ఇలాంటి వాటిపై ఎలాంటి హక్కు ఉండదు. ప్రభుత్వపరంగా లబ్ధిదారుల్ని తొలగించాలన్నా, కొత్తగా ఇవ్వాలన్నా అనేక విధివిధానాలు ఉంటాయి. వాటిని పాటించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అల్టిమేట్ వలంటీర్ కావడంవల్ల సమస్య వస్తోంది. వారికేం సంబంధం అనే వాదన వినిపిస్తోంది. వలంటీర్లపై ఈనాలుగేళ్లల్లో ఎన్నో ఆరోపణలొచ్చాయి. వలంటీర్లు అనేక రకాల క్రిమినల్‌కేసుల్లో నిందితులుగా మారారు.దీంతో ఈ వ్యవస్థ రానురాను నేరస్తులనిలయంగా మారుతోందన్న ఆరోపణలుగట్టిగా వినిపిస్తున్నాయి. వలంటీర్ అంటే స్వచ్ఛందం కాదా? డబ్బులు ఎలా ఇస్తారు? వలంటీర్లు తప్పు చేస్తే ఎవరు శిక్షిస్తారు? వలంటీర్లు లబ్ధిదారుడిని ఎంపిక చేయడమేంటి?ఆ బాధ్యతలు నిర్వర్తించాల్సిన సచివాలయసిబ్బంది ఏంచేస్తున్నారు? ఇవి వలంటీర్ల అక్రమాలపై హైకోర్టులో దాఖలైన హైకోర్టు సంధించిన ప్రశ్నలు. ఇప్పటికే ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన వార్డు మెంబర్లు, కౌన్సిలర్ల చేతులు కట్టేసింది ప్రభుత్వం. ప్రజాస్వామ్య వ్యవస్థలో గెలిచిన, ప్రజాసేవ చేయడానికి నాయకత్వలక్షణాలున్న వార్డు మెంబర్లకు జీతాలు కూడా ఇవ్వని ప్రభుత్వం పార్టీ కార్యకర్తలకు మాత్రం నెలకు ఐదువేల రూపాయలు ఇచ్చి పార్టీకోసం వాడుకుంటోంది. వారు చేసేది పార్టీపని. తీసుకునేది ప్రభుత్వ జీతం. ●



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం జులై 15 2023




# శాకాంబరిదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**అంబాజీపేట, జులై 14, (ప్రభాతవార్త):** ఆషాడమాసాన్ని పురస్కరించుకుని అంబాజీపేట వీరభద్ర టాకీస్ సమీపంలోఉన్న శ్రీ కనకదుర్గమ్మ, స్థానిక బస్ స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శుక్రవారం శాకాంబరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్థానికులు, భక్తులు సమకూర్చిన వివిద రకాల కూరగాయలతో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# మహాత్మా గాంధీ కలలుగన్న నిజమైన గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే సాధ్యం : మంత్రి వేణుగోపాలకృష్ణ






**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 14, (ప్రభాతవార్త):** మహాత్మా గాంధీ కలలుగన్న నిజమైన గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెచ్చిన విప్లవాత్మక వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ అని వాలంటీర్లపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ వారికి పూర్తి భరోసా కల్పిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ జెడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పీ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమంబీ సమాచార, పౌర సంబంధాలుబీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, పార్లమెంటు సభ్యులు వంగా గీత, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జెడ్పీ ఉపాధ్యక్షులు బుర్రా అనుబాబు, ఎం.పద్మలత, ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, కుడుపూడి సూర్యనారాయణరావు, కాకినాడ గ్రామీణం, జగ్గంపేట శాసనసభ్యులు కురసాల కన్నబాబు, జ్యోతుల చంటిబాబు, జెడ్పీ సీఈవో ఎ.రమణారెడ్డి తదితరులు హాజరయ్యారు. వాలంటీర్ వ్యవస్థ, ఖరీఫ్ సాగు ప్రణాళిక, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడం, ఇరిగేషన్ కార్యాచరణ, కౌలు రైతులకు రుణాలు, సీజనల్ వ్యాధుల కట్టడి, విద్యుత్ సరఫరా వ్యవస్థలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఆయా శాఖలకు సంబంధించి జెడ్పీటీసీలు తమ ప్రాంత అంశాలను లేవనెత్తగా అధికారులు వివరణ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణను వివరించారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలవుతున్న వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ అని, ఈ వ్యవస్థ ద్వారా అత్యంత సంతృప్తికర ఫలితాలు వస్తున్నాయని.. అయితే ఈ వ్యవస్థపై కొందరు ఆరోపణలు చేస్తున్నారని, వీటిని ఖండించడంతో పాటు వాలంటీర్లకు (మిగతా 6వ పేజీలో)

# బీసీలు రాజ్యాధికారం దిశగా పయనించాలి

**- హక్కుల సాధన కోసమే సంఘాలు - వైసీపీ ప్రభుత్వంలో ఏ కులానికి న్యాయం జరగలేదు - టిడిపి శెట్టిబలిజ సాధికార సమితి సభలో రెడ్డి సుబ్రమణ్యం**



**అంబాజీపేట, జులై 14, (ప్రభాతవార్త):** ఒక వ్యక్తిగా సాధించలేని సమస్యను, సామూహికంగా పరిష్కరించుకునేందుకే సంఘాలు ఏర్పాటు చేసారని, 1920లో శెట్టిబలిజ సంఘంను మహనీయుడు, దివంగత నాయకుడు దొమ్మేటి వెంకటరెడ్డి ఏర్పాటు చేసారని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఏపీ శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. టీడీపీ బీసీ పోరుబాట కార్యక్రమంలో బాగంగా మండలంలోని పుల్లేటికుర్రు కర్ణభర్త సంక్షేమ సంఘ భవనంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ శెట్టిబలిజ సాధికార సమితి కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన పి.గన్నవరం నియోజవర్గ శెట్టిబలిజ సాధికార సమితి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు సారధ్యంలో 1983లో ఏర్పాటైన తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీలకు సముచిత స్థానం కల్పించి, బీసీల అభివృద్ధి ఎంతో కృషి చేసారన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో బీసీలు రాజకీయ, ఆర్థిక, సామాజిక, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మరింత ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు కల్పించారన్నారు. బీసీ సాధికార సమితి ఏ వర్గానికో, ఏ కులానికో వ్యతిరేకం కాదని వైసీపీకి వ్యతిరేకం, టీడీపీకి అనుకూలమన్నారు. విద్యలేకపోతే విజ్ఞానం కోల్పోతామని జ్యోతీరావ్ పూలే అన్నారని, మన పిల్లలను విద్యావంతులను చేయడమే మన కర్తవ్యమన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పినట్లుగా భోదించు... సమీకరించు.. పోరాడు.. సూక్తులను పాటిస్తూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు భోదిస్తూ, ప్రజలను సమీకరించి, అవినీతి, ప్రజా వ్యతిరేక వైసీపీ ప్రభుత్వంపై పోరాడుతున్నామన్నారు. బీసీలకు 56 కార్పోరేషన్లు ఏర్పాటు చేసామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం కార్పోరేషన్ చైర్మన్లకు కుర్చీ కూడా వేయలేదని ఆక్షేపించారు. అమలాపురం పార్లమెంటు ఇన్చార్జి గంటి హరీష్ మాధూర్ మాట్లాడుతూ గత ఏడాది కోనసీమ అల్లర్ల నేపథ్యంలో ఇద్దరు మంత్రులు ఉండి కూడా ఏమీ మాట్లాడలేని పరిస్థితి నెలకొందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో బీసీలకు 33 శాతం ఉన్న రిజర్వేషన్లను వైసీపీ ప్రభుత్వం 23 శాతానికి కుదించిందన్నారు. మద్యంను పూర్తిగా నిషేధిస్తామని చెప్పిన ప్రభుత్వం రాష్ట్రంలో కాలువలా పారిస్తోందన్నారు. లిక్కర్, ఇసుక నుండి వస్తున్న కోట్లాది రూపాయలు ఎక్కడికి పోతున్నాయో తెలియదన్నారు. ఇటీవల వేమగిరిలో జరిగిన టిడిపి మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టో "సూపర్ సిక్సర్"తో వైసీపీలో గుబులు మొదలయ్యిందని హరీష్ మాధుర్ అన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకు వస్తామని చెబుతున్న టిడిపికి బీసీలపై ఉన్న ప్రేమను తెలియజేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీలు టిడిపిని అధికారంలో తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని హరీష్ మాధుర్ అన్నారు. సంపద సృష్టించేవాడు గొప్పవాడా... అప్పుడు చేసేవాడు గొప్పవాడా ... (మిగతా 6వ పేజీలో)

# జమ్మలమడక వ్యాఖ్యలపై భాజపా రూరల్ అధ్యక్షుడు కాళ్ళ ధనరాజు ఫైర్



**కాకినాడ రూరల్, జులై 14, (ప్రభాతవార్త):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు,మాజీ కేంద్ర మంత్రి దగ్గుపాటి పురంధేశ్వరి పై రాష్ట్ర వైసిపి మహిళా నాయకురాలు జమ్మలమడక నాగమణి చేసిన వ్యాఖ్యలకు రూరల్ మండలం భాజపా ఆధ్యక్షులు కాళ్ళ ధనరాజు ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వానికి, వైసిపి పార్టీకు భజన చేయాలనే తాపత్రాయంతో జమ్మలమడక స్థాయికి మించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసారు. వైసిపి పార్టీ ఇచ్చే నామినేటెడ్ పదవుల కోసం వైసిపి పార్టీలో చాలామంది భారతీయ జనతా పార్టీని విమర్శిస్తున్నారని, ఇందులో భాగంగా జమ్మలమడక ఒక ఆడుగు ముందుకు వేసి పురంధేశ్వరి పై నోరు పారేసుకుంటున్నారని అది మంచి పద్ధతి కాదని, పాలనా పరంగా విమర్శలను ఆహ్వానించవచ్చునని, వ్యక్తిగత విమర్శలు మంచివి కావని అన్నారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసిన దివంగత నేత ఎన్టీఆర్ కుమార్తెగా, ఈ దేశానికి మంత్రిగా చేసిన అనుభవజ్ఞురాలు అయిన పురంధేశ్వరిపై జమ్మలమడక స్థాయి గుర్తెరిగి విమర్శలు చేయాలని లేని పక్షంలో భాజపా పార్టీ తరుపున తాము చేసే ప్రకటనలు సైతం స్వీకరించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సైతం ఇప్పటి వరకు విమర్శించలేదని, కొత్తగా పదవులు వచ్చాయని పార్టీ ప్రాపకం కోసం ఒక ఉన్నతమైన మహిళను విమర్శించటం మీ స్థాయికి తగదని హితవు పలికారు.

# భార్య చేతిలో భర్త హతం

- అయినవిల్లి లంకలో వెలుగు చూసిన ఘటన
- భర్త చేతిలో నిత్యం వేధింపులకు గురైన మహిళ
- భర్త వేధింపులు తాళలేక హత్య
- పోలీసుల ముందు లొంగిపోయిన నిందితురాలు




**అయినవిల్లి, జులై 14, (ప్రభాతవార్త):** తాగొచ్చి చిత్రహింసలు పెడుతున్న భర్తను భరించలేక కడ తేర్చిందో భార్య. మద్యానికి బానిసై నిత్యం వేధింపులకు గురి చేస్తుండడంతో భర్త వేదింపులు భరించలేక విసిగిపోయి, తట్టుకోలేని భార్య భర్తను చెంబుతో కొట్టి దారుణంగా హతమార్చింది. ఈ ఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం అయినవిల్లి లంక గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటనపై స్థానికులు, పోలీసులు వివరాల ప్రకారం.. ఇసుకపట్ల రామకృష్ణ (34)కు, సత్యనాయణమ్మకు గత 15 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తె పదవి తరగతి చదువుతోంది. కుమారుడు వికలాంగుడు కాగా చదువుకుంటున్నారు. రామకృష్ణ మద్యానికి బానిస కావడంతో వారి కాపురంలో కలహాలు మొదలయ్యాయి. ఇద్దరు చీటికి.. మాటికీ గొడవలు పడేవారు. ఒకానొక దశలో వారి కాపురం విడాకుల వరకు వెళ్లింది. ఈ నేపథ్యంలో ఇరువురు కుంటుంబాల గ్రామ పెద్దలు వారిరువురి మధ్య గొడవలను సమర్ధించడంతో కాపురం సజావుగా సాగుతుంది. అయినా రామకృష్ణ మద్యం సేవించడం మానలేదు. తరచూ ఇంట్లోనూ, వీధిలోనూ గొడవలు పడేవాడు. ఈ నేపథ్యంలో రామకృష్ణపై పలు కేసులు కూడా నమోదు చేసినట్లు పోలీసులు తెలుపుతున్నారు. కాగా గురువారం రాత్రి పీలకదాకా మద్యం సేవించి ఇంటికి వచ్చిన రామకృష్ణ అర్ధరాత్రి సమయంలో తన పిల్లలు పడుకున్న మంచంపై బట్టలు విప్పి మూత్రం పోసి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ నేపథ్యంలో రామకృష్ణకు, భార్య సత్యనారాయణమ్మకు మధ్య వాగ్వివాదంతో పాటు గలాటా జరిగింది. దీంతో విసిగిపోయిన భార్య సత్యనారాయణమ్మ చెంబుతో భర్త రామకృష్ణ తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. స్థానికులు సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న అయినవిల్లి ఎస్ఐ ఎస్ నాగేశ్వరరావు, సిఐ ప్రశాంత కుమార్ ఘటనాస్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలపై విచారణ చేపట్టారు. సిఐ ప్రశాంతకుమార్ పర్యవేక్షణలో ఎస్ఐ నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా నిందితురాలు సత్యనారాయణమ్మతో పాటు మృతుడు రామకృష్ణ తల్లితండ్రులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హతుడు రామకృష్ణ తల్లి సత్యవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.

# వాడపల్లి వెంకన్న ఆలయ అన్నదాన భవన నిర్మాణానికి రూ. 40 లక్షల భారీ విరాళం



**ఆత్రేయపురం, జులై 14, (ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన భవనం నిర్మాణానికి కృషి చేస్తున్నారు. అయితే ఈ నిర్మాణానికి గానూ హైదరాబాదుకు చెందిన కార్పొరేట్ దిగ్గజం అరబిందో ఫార్మా యాజమాన్యం రూ.40 లక్షల రూపాయలు భారీ విరాళాన్ని అందించి దాతృత్వాన్ని చాటుకుంది. ఈ మేరకు యాజమాన్యం శుక్రవారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించి ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు సమక్షంలో విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ అరబిందో యాజమాన్యం ప్రతినిధులకు ఆలయ అర్చకులు సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామిని దర్శించిన అనంతరం తీర్థప్రసాదాలు ఆశీస్సులు అందజేశారు. స్వామి ఫోటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్యసాయి, ఆలయ అర్చకులు, సిబ్బంది నారాయణ, రామానుజన్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కింద 13 రోజుల్లో 2,84,760 పౌర సేవలు అందించాం : కలెక్టర్ మాధవీలత


**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 14, (ప్రభాతవార్త):** జిల్లాలో ఇప్పటి వరకూ 306 గ్రామ వార్డు సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష క్యాంప్ నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.కె. మాధవీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమం జూలై 1వ తారీకు నుండి 30వ తారీఖు (మిగతా 7వ పేజీలో)

# వాలంటీర్లు.. వైసీపీ వైపే ఉన్నారా.? ఉంటారా.?




**అయినవిల్లి, జులై 14, (ప్రభాతవార్త):** వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద పవన్ కళ్యాణ్ తీవ్రాతి తీవ్రమైన విమర్శలు గతంలోనూ చేశారు. అప్పుడెప్పుడూ పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మల్ని వైసీపీ దగ్ధం చేసిన పరిస్థితి లేదు. కానీ, వాలంటీర్ వ్యవస్థపై జనసేనాని ఆరోపణలు చేశాక, వైసీపీ కార్యకర్తలు తీవ్రస్థాయిలో పవన్ కళ్యాణ్ మీద మండిపడ్డారు. దిష్టిబొమ్మలు తగలబెట్టారు. పైకి వాలంటీర్ల ఆందోళన.. అంటూ వైసీపీ బిల్డప్ ఇస్తున్నా, తెరవెనుక ఏం జరుగుతోందో అందరికీ తెలుసు. వాలంటీర్ వ్యవస్థను తాము ప్రొటెక్ట్ చేస్తున్నామన్న భావన అయితే వైసీపీ కలగజేయగలిగింది. వైసీపీనే ఈ వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చింది. ఓ సారి వాలంటీర్ వ్యవస్థలో పనిచేస్తున్నవారిని ఉద్యోగులనీ, ఇంకోసారి.. స్వచ్ఛంద సేవకులు మాత్రమేననీ.. ఇలా వైసీపీ భిన్న వాదనలు వినిపించడం తెలిసిన విషయమే. పైగా, ఐదు వేల రూపాయల గౌరవ వేతనానికి పని చేయడం చాలా చాలా కష్టంగా (మిగతా 7వ పేజీలో)

# శాకాంబరిగా మావుళ్ళమ్మ తల్లి



**అమలాపురం రూరల్, జులై 14, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మావుళ్ళమ్మ తల్లి అమ్మవారు ఆషాడ మాసం సందర్భంగా శాకాంబరి దేవిగా శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలతో మావుళ్ళమ్మ తల్లి అమ్మవారిని శాకాంబరిగా అలంకరించారు. శాకాంబరి దేవిగా దర్శనమిచ్చిన మావుళ్ళమ్మ తల్లిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.

## పాశర్లపూడిలో జగనన్న సురక్ష కార్యక్రమం



**మామిడికుదురు, జులై 14, (ప్రభాతవార్త):** మండలంలోని పాశర్ల పూడి గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ కొనుకు ప్రేమజ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకంలో పాశర్లపూడి గ్రామస్తులు పలు రకాల ధ్రువపత్రాల కోసం వాలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకోగా ఈ సమావేశంలో వారికి ధ్రువపత్రాలు అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలలో ఈవిధానం ఎన్నడూ లేదని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని జగనన్న ఈ సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారన్నారని గతంలో ఒక ధృవపత్రం కోసం రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగ వలసి వచ్చేదన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉండాలని నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో జక్కంపూడి వాసు,ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు యు. వి.వి.సత్యనారాయణ,మాజీ సర్పంచ్లు మొల్లేటి త్రిమూర్తులు, కొనుకు నాగరాజు, నాయకులు తోరం భాస్కరరావు, చిక్కం బుజ్జిబాబు, తహశీల్దార్ రియాజ్ హుస్సేన్, ఎంపిడిఓ కె.వెంకటేశ్వరరావు, వాలంటీర్లు, గృహ సారధులు, కన్వీనర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కామరాజుపేటలో స్మశాన వాటికకు వెళ్లేందుకు వంతెనకు నిధులు మంజూరు చేయాలి

### ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ రమేష్



**గోకవరం, జులై 14, (ప్రభాతవార్త):** కామరాజుపేట గ్రామంలో స్మశాన వాటికకు వెళ్లేందుకు కాలువపై వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఎంపీ వంగా గీతను లిఖితపూర్వకంగా కోరారు. వివరాల ప్రకారం కామరాజుపేటలో సుమారు 12 మంది కులస్థులు కర్మకాండలు నిర్వహించుకోవడానికి కాలువ దాటి వెళ్లాల్సి ఉండగా వర్షాకాలంలో కాలువ దాటలేక కర్మకాండలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనిపై ఇటీవల గ్రామస్తులు ఈ సమస్యను ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో శుక్రవారం కాకినాడలో జరిగిని జిల్లా పరిషత్ సమావేశంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జెడ్పీటీసీ దాసరి శ్రీరంగరమేష్‌లు జిల్లా పరిషత్ సమావేశంలో విజప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే చంటిబాబు కాలువపై వంతెన నిర్మించాలని ఎంపీ వంగా గీతను లిఖిత పూర్వకంగా విజప్తి చేశారు. అలాగే ఎంపీపీ, జెడ్పీటీసీలు జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎంపీ వంగా గీతలను స్వయంగా కలుసుకుని వంతెన నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు పాల్గొన్నారు.

## కో-ఆపరేటివ్ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే గొల్లపల్లి కార్యకర్తలు



**యానం, జులై 14, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం కో-ఆపరేటివ్ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షకు ఎమ్మెల్యే గొల్లపల్లి కార్యకర్తలు మద్దతు తెలిపారు. కో-ఆపరేటివ్ ఉద్యోగుల చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాలుగో రోజుకు చేరింది. 30 జీతాలతో పాటు తమ డిమాండ్లు నెరవేర్చాలని కో-ఆపరేటివ్ ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. వీరికి రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపాయి. స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆదేశాల మేరకు కార్యకర్తలు, అభిమానులు కో-ఆపరేటివ్ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. యానం బిజెపి పార్టీ ప్రెసిడెంట్ కనకాల రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి వెళ్లి దీక్షకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం పరిపాలన అధికారికి కో-ఆపరేటివ్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

## మహాత్మా గాంధీ కలలుగన్న నిజమైన గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే సాధ్యం : మంత్రి వేణుగోపాలకృష్ణ

(5వ పేజీ తరువాయి)

మేమున్నామంటూ భరోసా కల్పించేలా, ఈ వ్యవస్థను తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపేలా తీర్మానం చేయాలంటూ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు కోరగా.. దీనిపై మంత్రులు, ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సందర్భంగా దాదాపు రెండు కోట్ల మంది ప్రజలను కలిసి.. ప్రజల కష్టాలను గుర్తించి, పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను తీసుకొచ్చారని.. ఇవి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ వ్యవస్థలు ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువచేశాయని.. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా పేదలకు సంక్షేమ పథకాలు, ప్రజలకు సేవలు అందుతున్నాయన్నారు. అర్హత ఒక్కటే ప్రాతిపదికగా పేదలకు పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి వ్యవస్థపై కొందరు చేస్తున్న ఆరోపణలను తీవ్రవంగా ఖండిస్తున్నట్లు, వాలంటీర్లకు భరోసా కల్పిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థను అనేక రాష్ట్రాలు రోల్‌మోడల్‌గా తీసుకుంటున్నాయని.. కష్టమైన ఓ గొప్ప వ్యవస్థను తెచ్చి, విజయవంతం చేసి చూపిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని.. వాలంటీర్లకు అందరూ మద్దతుగా నిలవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. తీర్మానానికి మద్దతుగా ఎంపీ వంగా గీత, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, శాసనసభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడిన అనంతరం జెడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ఈ తీర్మానాన్ని చారిత్రక తీర్మానం పేర్కొంటూ సమావేశంలో ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

**వ్యవసాయం ఇరిగేషన్‌పై కీలక చర్చ**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఈ సీజన్‌ను విజయవంతంగా ముగించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. లోటు వర్షపాతం-ఖరీఫ్ ప్రారంభ పనులపై ప్రభావం, విత్తనాలు, ఎరువులు అందుబాటు, సాగునీటి కాలువల ద్వారా నీటి ప్రవాహం చిట్టచివరి వరకు చేరేందుకు చేపట్టాల్సిన పనులు, సీసీఆర్‌సీ కార్డులు, కౌలు రైతులకు రుణాలు, కాలువల్లో తూటి కాడ, గుర్రపుడెక్క తొలగింపు, డ్రైన్ల ఆధునికీకరణ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఇప్పటివరకు లోటు వర్షపాతం నమోదైందని.. ఇప్పుడిప్పుడే వానలు కురుస్తున్నాయని ఈ నేపథ్యంలో నారుమళ్లు కాకుండా నేరుగా వెదజల్లే పద్ధతిని అనుసరిస్తే బాగుంటుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. దీనిపై గ్రామసభలు పెట్టి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. మెట్టప్రాంతాల్లో రాగి వంటి చిరుధాన్యాల సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు కూడా సరఫరా చేసినట్లు తెలిపారు. 10 వేల వరకు భూసార పరీక్షల నమూనాలు తీసినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంపై చర్చ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ జిల్లాలో కౌలురైతులకు గతేడాది 40 వేల సీసీఆర్‌సీ కార్డులు అందించామని.. ఈసారి ప్రతి ఒక్క కౌలు రైతుకు కార్డు అందించి, త్వరితగతిన రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే 36 వేల వరకు కార్డులు అందించినట్లు వెల్లడించారు. భూ యజమానులు దూర ప్రాంతంలో ఉంటే వీడియోకాల్ ద్వారా అంగీకారం తీసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. కౌలు రైతులను గుర్తించేందుకు వాలంటీర్, వీఏఏ ఇంటింటి సర్వే చేస్తున్నట్లు వివరించారు.

**సీజనల్ వ్యాధులపై చర్చ**

డెంగీ నివారణ మాసోత్సవాలు సందర్భంగా వైద్య, ఆరోగ్యశాఖ రూపొందించిన ప్రత్యేక పోస్టర్లను మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఆవిష్కరించారు. సీజనల్ వ్యాధులతో పాటు డెంగీ కట్టడికి క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలు, పారిశుధ్య, ఇతర ప్రత్యేక కార్యక్రమాలు, ఆసుపత్రుల్లో ర్యాపిడ్ కిట్ల అందుబాటు తదితరాలపై చర్చించారు. కాకినాడ రూరల్, కోటనందూరు తదితర ప్రాంతాల్లో ఫైలేరియా కేసులు నమోదవుతున్నందున జిల్లావ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి సర్వే చేయాలని సమావేశంలో నిర్ణయించారు. వైద్య సేవలు పొందేందుకు పేదలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైద్య రంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు మంత్రి వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో ఈ నాలుగేళ్లలో దాదాపు 51 వేల మందిని నియమించినట్లు వివరించారు. వైద్య సేవలు అందించడంలో ఎక్కడా లోటుపాట్లు జరక్కుండా ఉండేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఖాళీలను భర్తీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మ కార్యక్రమం నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల కార్యక్రమం కింద ఇళ్ల మంజూరు, గ్రౌండింగ్, లేఅవుట్లలో మౌలిక వసతుల కల్పన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్లాంటేషన్ పనులపై చర్చించారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. తొలిసారిగా సర్వసభ్య సమావేశానికి హాజరైన శాసన మండలి సభ్యులు కుడుపూడి సూర్యనారాయణ రావును మంత్రులు ప్రజాప్రతినిధులు సత్కరించారు. సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జెడ్పీటీసీలు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా పరిషత్ పరిపాలన అధికారి ఎం.బుజ్జిబాబు తదితరులు హాజరయ్యారు.

## వైసీపీతోనే దళిత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యం

### - వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కప్పల శ్రీధర్




**రావులపాలెం, జూలై 14 (ప్రభాతవార్త) :** దళిత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కప్పల శ్రీధర్ అన్నారు. రావులపాలెం వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భూమి లేని దళిత, బడుగు బలహీన వర్గాలకు చెందిన 46,935 మందికి 54,129.45 ఎకరాల భూ పంపిణీకి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కప్పల శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ఈ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. అయితే ప్రతిపక్షాలకు సంక్షేమం, అభివృద్ధి కనబడడం లేదని, దిక్కుతోచని పరిస్థితుల్లో ప్రతిపక్షం ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ వైసీపీ విజయం ఖాయమని, ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేసారు. ప్రజలంతా జగన్ వెంటే ఉన్నారన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు మాజీ జెడ్పీటీసీ సాకా ప్రసన్నకుమార్, కొల్లి శ్యామ్, కనుమూరి శ్రీనివాసరాజు, నేకూరి రాజేష్ కుమార్, కప్పల నాగేశ్వరరావు, కోనాల రాజు, గాడి క్రిస్టాఫర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ సాధికార కమిటీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా కుడుపూడి

**అయినవిల్లి, జులై 14, (ప్రభాతవార్త):** రాష్ట్ర బిసి విభాగం శెట్టిబలిజ సాధికార కమిటీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా మండలంలోని అయినవిల్లి గ్రామానికి చెందిన కుడుపూడి దుర్గారావు (బుజ్జి) నియమితులైనట్లు పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్, అమలాపురం పార్లమెంట్ ఇంచార్జి గంటి హరీష్ మాధుర్ బాలయోగి శుక్రవారం ఓ ప్రకటనలో తెలియచేసారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషిచేసిన అమలాపురం పార్లమెంట్ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం, పార్లమెంట్ ఇంచార్జి గంటి హరీష్, సాధికార కమిటీ కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, కో కన్వీనర్ నామన రాంబాబు, మండలం తెలుగుదేశం పార్టీ నాయకులకు ఈ సందర్భంగా కుడుపూడి బుజ్జి కృతజ్ఞతలు తెలియజేశారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

### - గుర్తు పట్టని విధంగా నుజ్జు నుజ్జయిన మృతదేహం

**గండేపల్లి, జూలై 14 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం నీలాద్రిపేటలోని జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రాజమండ్రి వైపు నుండి జగ్గంపేట వైపునకు పోవు రోడ్డులో నీలాద్రిరావుపేట గ్రామానికి చెందిన మట్టాడి చిట్టెమ్మ (75) రోడ్డు దాటుతుండగా అదే సమయంలో జగ్గంపేట వైపునకు వెళుతున్న లారీ డ్రైవర్ తన లారీని వేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడుపుకుని వచ్చి చిట్టెమ్మను ఢీకొట్టడంతో ఆమె శరీరం నుజ్జు నుజ్జు అయ్యి అక్కడకు అక్కడే చనిపోయినట్లుగా ఆమె కుమార్తె ఇచ్చిన ఫిర్యాదుపై గండేపల్లి ఎస్ఐ వై గణేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే జగ్గంపేట సిఐ సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్ఐ యర్రంశెట్టి గణేష్ కుమార్‌లు అప్రమత్తమై లారీలో పరారవుతున్న డ్రైవర్‌ను లారీని అదుపులోకి తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ ములంపాక సురేష్ బాబు సంఘటన స్థలానికి చేరుకుని మృతురాలు కుటుంబ సభ్యులను ఓదార్చి సహాయక చర్యలు చేపట్టారు.

## ఘనంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు




**ముమ్మిడివరం, జులై 14, (ప్రభాతవార్త):** ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ముమ్మిడివరంలో పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మహిపాల చెరువు గ్రాండ్ పార్క్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య భారీ కేకులు కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ ఎంపీపీ కోలా గంగాభవాని జడ్పిటిసి కుడిపూడి శంకర్రావు పెనుమత్స చిట్టిరాజు కుడిపూడి శివన్నారాయణ మోర్త మిరియం జ్యోతి రాయుడు సునీత పాలేపు లక్ష్మి నల్లా నరసింహమూర్తి ముదునూరి సతీష్ రాజు దొమ్మేటి శామ్యూల్ సాగర్ నేల కిషోర్ కుమార్ పెయ్యల చిట్టిబాబు నడింపల్లి సూరిబాబు రాజు జగతా బాబ్జి బొంతు సత్య శ్రీనివాస్ కోలాబాబ్జీ వేగిరౌతు రాజబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వెంకటస్వామినాయుడు మృతి పట్ల సంతాపం



**అంబాజీపేట, జులై 14, (ప్రభాతవార్త):** అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డు అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కొర్లపాటి వారిపాలెంనకు చెందిన కంఠంశెట్టి వెంకట స్వామినాయుడు (58) గుండెపోటుతో శుక్రవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. వెంకటస్వామి నాయుడుకు భార్య, కుమార్తె ఉన్నారు. నాయుడు అకాల మృతి చెందడంతో మార్కెట్ యార్డు చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, కార్యదర్శి యాళ్ల సత్యభాస్కర్, ఉద్యోగులు, తోటి సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు.

## బీసీలు రాజ్యాధికారం దిశగా పయనించాలి

(5వ పేజీ తరువాయి)

ప్రజలే నిర్ణయించాలని హరీష్ మాధుర్ కోరారు. అనంతరం రాష్ట్ర బీసీ విభాగం, సాధికార సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా నియమితులైన కుడుపూడి దుర్గారావు (బుజ్జీ)ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు కుడుపూడి సత్యబాబు, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి నామన రాంబాబు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మట్టపర్తి రామకృష్ణ, సంసాని పెద్దిరాజు, మేడిశెట్టి సూర్యనారాయణ, పిల్లి సత్యబాబు, యనమదల రాజబాబు, చింతపల్లి రామకృష్ణ, దత్తులూరి శ్రీనురాజు, గూడాల ఫణి, వాసంశెట్టి పల్లంశెట్టి, పబ్బినీడి రాంబాబు, దొమ్మేటి శ్యామ్, పితాని కేశవ, దొమ్మేటి రామారావు, దొమ్మేటి సురేష్, దొమ్మేటి ప్రభాకర్రావు, కేతా అర్జునుడు, చిట్టూరి హరికృష్ణలు పాల్గొన్నారు.

## వివాహిత అనుమానస్పద మృతి



**అమలాపురం రూరల్, జులై 14, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం నల్లమిల్లి గ్రామానికి చెందిన బద్రి దివ్య రమ్య (20) శుక్రవారం ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. కుటుంబ వివాదాల కారణంగానే రమ్య ఆత్మహత్య చేసుకుందని స్థానికులు చెబుతున్నారు. పేరూరు గ్రామానికి చెందిన రమ్యకు రెండేళ్ల క్రితం నల్లమిల్లి గ్రామానికి చెందిన బద్రి గంగరాజుతో వివాహం అయ్యింది. అయితే వీరికి ఇంతవరకు సంతానం కలగలేదు. సమాచారం తెలుసుకున్న తాలూకా ఎస్ఐ అందే పరదేశి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతిపై ఆరా తీశారు. బంధువుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరదేశి తెలిపారు.

## వరద ముందస్తు చర్యలపై సమావేశం నిర్వహించిన పరిపాలన అధికారి



**యానం, జులై 14, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం గౌతమీ గోదావరికి వరద ముంపు ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి కోరారు. శుక్రవారం ఆర్ఎఒ ఛాంబర్‌లో వివిధశాఖల అధికారులతో ముందస్తు ఏర్పాట్లుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పిడబ్ల్యు సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని అవుట్ఫాల్ స్లూయిజ్ల వద్ద గేట్లు పరిస్థితి, ఇసుక బస్తాలు సిద్దం చేయడం, ఏటిగట్ల వద్ద బలహీనంగా ఉన్నచోట్ల పటిష్టపరిచడం తదితర అంశాలు గూర్చి మాట్లాడారు. ఓల్డ్ రాజీవ్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన లాకుగేట్లు ఏర్పాటు గూర్చి చర్చించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పిడబ్ల్యుడి, విద్యుత్, మత్స్యశాఖ, సోషల్ వెల్ఫేర్, మున్సిపాలిటీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఏ.పి.ఎమ్‌కు సన్మానం



**కాట్రేనికోన, జూలై14 (ప్రభాతవార్త):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏ.పి.ఎమ్‌గా పనిచేసి బదిలీ అయిన శ్యామ్ రాజును శుక్రవారం ఘనంగా సన్మానించారు. సుదీర్ఘ కాలం పాటు మండలంలో ఎటువంటి వివాదాలు లేకుండా సమన్వయంతో పనిచేసారని వక్తలు అన్నారు. దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో శ్యామ్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి పాలెపు లక్ష్మీ ధర్మారావు, ఎంపిడిఓ వెంకటచలం, ఈ.సి వీరబాబు, అసిస్టెంట్స్, సిబ్బంది ఉన్నారు.

## ఆదిత్య ప్రొఫెసర్ వెంకటేశ్వర్లుకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి, జులై 14, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థలకు చెందిన ఆదిత్య కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న ఎమ్. వెంకటేశ్వర్లుకి "మొనాడ్ యూనివర్సిటీ, హపూర్ (యు.పి) నుంచి డాక్టర్ అఫ్ ఫీలాసఫీ (డాక్టరేట్) పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా.నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు. డా.సచిన్ సక్సేనా నేతృత్వంలో ఎమ్. వెంకటేశ్వర్లు సమర్పించిన శీర్షిక "ఎ పైప్ లైన్ అండ్ పారలెల్ ప్రోసెసింగ్ మెదడాలజి ఫర్ ఎఫెక్టివ్ రిమోట్ సేన్సింగ్ ఇమేజస్" అనే అంశంపై థీసిస్ సమర్పించినందుకు గాను ఈ డాక్టర్ అఫ్ ఫీలాసఫీ పొందారని తెలిపారు.డా. వెంకటేశ్వర్లు తన జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అకాంక్షిస్తూ ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. ఎన్.శేషారెడ్డి, వైస్ చైర్మన్ డా.ఎన్. సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డా.ఎమ్.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఎ.రమేష్, డీన్ పి.ఎస్.వి.వి.యస్. రవి కుమార్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డా. జి.రామ కృష్ణ, వివిధ విభాగాధిపతులు, ప్రొఫెసర్స్ అభినందనలు తెలియజేసారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు



**గండేపల్లి, జులై 14, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామ శివారున పేకాట ఆడుతున్న నలుగురు ఆశాములను పట్టుకుని వారి వద్ద నుండి నాలుగు వేల రెండు వందల యాభై రూపాయలు నగదును స్వాధీన పరుచుకుని వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు గండేపల్లి ఎస్సై వై గణేష్ కుమార్ తెలిపారు.

# బెదిరింపులు ప్రలోభాలకు గురి చేసే సంస్కృతి వైసీపీదే



**రావులపాలెం, జూలై 14 (ప్రభాతవార్త) :** టీడీపీలో చేరిన వారిని బెదిరింపులు ప్రలోభాలకు గురి చేసి తిరిగి పార్టీ కండువాలు కప్పుతున్నది వైసీపీ నేతలే అని టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. రావులపాలెంలో శుక్రవారం నాయకులు మాట్లాడుతూ ఇటీవల పలువురు వైసీపీ కార్యకర్తలు, తటస్థులు మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం చూసి ఓర్వలేక ఎమ్మెల్యే జగ్గిరెడ్డి వారిలో కొందరిని బెదిరింపులతోనూ, ప్రలోభాలతోనూ తిరిగి తమ పార్టీలోకి రావాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ బెదిరింపులతో పార్టీ కండువాలు కప్పుతోందని తిరిగి ఎమ్మెల్యే ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలో ఉండి ప్రభుత్వ యంత్రాంగాన్ని తమ చెప్పు చేతుల్లో పెట్టుకుని సంక్షేమ పథకాలను ఎరగా చూపి నిత్యం పేదలను ప్రలోభాలకు గురి చేస్తున్నది వైసీపీ నేతలే అన్నారు. చిన్న చిన్న పనుల కోసం తన వద్దకు వచ్చిన వారిని సైతం ఓటు తనకే వేయమంటూ ఒట్లు పెట్టించుకోవడం కార్యక్రమంగా పెట్టుకుంటున్న మీరా విమర్శలు చేసేది అని ఎద్దేవా చేసారు. తెలుగుదేశం పార్టీ పట్ల, చంద్రబాబు నాయుడు పాలనా విధానం పట్ల ఆకర్షితులై బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఎందరో పార్టీలో చేరుతున్నారని, ముందు ముందు మరిన్ని చేరికలు ఉంటాయని స్పష్టం చేసారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేసిన వైసీపీ నేతలకు బుద్ధి చెప్పే విధంగా తెలుగుదేశం పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. జారిపోతున్న పార్టీ కేడర్ ను కాపాడుకోలేక, బెంబేలెత్తి వైసీపీ నేతలు విమర్శలకు దిగుతున్నారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రావులపాలెం మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు, ముత్యాల బాబ్జి, మాసాబత్తుల ఆనందరావు, చిలువూరి సతీష్ రాజు కాసా విజయసాగర్, సిద్దిరెడ్డి శ్రీనివాస్, పడాల బులికొండారెడ్డి, పసుపులేటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం


## - 3,888 మందికి ధ్రువపత్రాలు పంపిణీ

**ఆత్రేయపురం, జులై 14, (ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ 1, 2 సచివాలయాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లకు సంబంధించి 3888 మందికి అధికారులు, ప్రజాప్రతినిధులు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆత్రేయపురం జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్పల శ్రీధర్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీను రాజు, స్థానిక గ్రామ సర్పంచ్ కొడమంచిలి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు బందెల రాజేశ్వరి, సమయం తుల అనసూయ, కుంచె సత్యవతి చేతుల మీదుగా లబ్ధిదారులకు అధికారులు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం ఎంపీడీవో నాతి బుజ్జి, తహసిల్దార్ డివిఎన్ అనిల్ కుమార్, మండల పరిషత్ ఏఓ సురేంద్ర రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ ఎండి ఇస్మాయిల్, ఈవో పి ఆర్ డి యు చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని జగనన్న సురక్ష



కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఇంటింటికి ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు, ధ్రువపత్రాలు అందించే వినూత్న కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టడం వల్ల ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతున్నట్లు, సంపూర్ణ మద్దతు లభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ర్యాలీ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈలి శ్రీరామచంద్రమూర్తి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కింద 13 రోజుల్లో 2,84,760 పౌర సేవలు అందించాం : కలెక్టర్ మాధవీలత



(5వ పేజీ తరువాయి)

వరకు తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 మండలాలు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 512 సచివాలయాలకు గానూ ఇప్పటి వరకు మొత్తం 306 సచివాలయాలు నందు జగనన్న సురక్ష క్యాంపులు పూర్తి అయ్యాయని కలెక్టర్ మాధవీలత వెల్లడించారు. వాలంటీర్లు సచివాలయం ఉద్యోగులతో కలిసి మొత్తం 3,04,530 ఇళ్లను సందర్శించగా, వివిధ అర్జీలకు సంబందించిన 2,84,760 సర్వీస్ లను స్వీకరించి, అర్హత మేరకు ధ్రువపత్రాలను ప్రజలకు జారీ చేయడం జరిగిందని అన్నారు. పదకొండు రకాల పౌర సేవలను జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఆదాయం మరియు కుల ధ్రువీకరణ పత్రములు-2,74,170, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ - 6,070, రైతులకు కౌలు కార్డులు - 710, జిఎస్‌డబ్ల్యుఎస్ సర్వీసులు-1,594, నూతన ఆరోగ్యశ్రీ కార్డులు-182, లేబర్ సర్టిఫికెట్లు-2, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు-55, వివిధ రకముల కొత్త పెన్షన్లు కొరకు దరఖాస్తు-19, పై విధముగా వివిధ రకముల సర్వీసులను లబ్ధిదారులకు అందించడం జరిగినదని, ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు. పౌర సేవలు అందించే సామర్థ్యం కలిగిన సచివాలయ వ్యవస్థ ద్వారా పౌర సేవలు వారి ఇంటి వద్దనే అందచేసే క్రమంలో జగనన్న సురక్ష ద్వారా ఇంటింటి సర్వే సత్ఫలితాలను అందిస్తోందని అన్నారు.

# సర్పంచ్ ప్రమేయం లేకుండా జగనన్న సురక్ష కార్యక్రమం

## - ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న వైసీపీ నాయకులు

**కొత్తపేట, జులై 14, (ప్రభాతవార్త):** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంలా కాకుండా వైసీపీ కార్యక్రమంలా నిర్వహిస్తున్నారని, ఇతర పార్టీల ప్రజాప్రతినిధులను అవమానిస్తున్నారని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. కొత్తపేటలో శుక్రవారం మండల టీడీపీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచులు ఉన్న గ్రామాల్లో అధికారుల పేరు చెప్పి వైసీపీ నేతలే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఎటువంటి ప్రభుత్వ హోదా లేని వ్యక్తులు ఛైర్మన్లుగా చెప్పకుంటూ కార్యక్రమాలను హైజాక్ చేసి, ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కొత్తపేట మండలం వానపల్లిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌ను అవమానపరుస్తూ అధికారులతో కలిసి వైసీపీ నాయకులు ప్రవర్తించిన తీరు ఆక్షేపనీయం అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ముందుగా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అధికారులను అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు సభా వేదికను హైజాక్ చేస్తున్నారన్నారు. దీనికి సహకరించిన అధికారులుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. పరిపాలన విషయంలో వైసీపీ నేతలు ఇలాగే ప్రవర్తిస్తే తగు రీతిలో బుద్ధి చెబుతామని టీడీపీ ఎస్సీ సెల్ కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షుడు పల్లి ఏసు, వానపల్లి ఉప సర్పంచ్ గనిశెట్టి వీరేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వీరన్న, ఎంపీటీసీ సభ్యులు మాకే నాగభూషణం, బళ్ళ సుధారాణి, అప్పారి శ్రీనివాస్ హెచ్చరించారు.

# జగనన్న సురక్షతో ప్రతీ ఒక్కరికీ ప్రయోజనం

## - జెడ్.పి.టి.సి పరిమి మంగతాయారు బాబు

**గండేపల్లి, జూలై 14 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం ఎన్టి రాజాపురం గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జడ్పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎప్పటికీ అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న పార్టీ వైయస్సార్ పార్టీ అని, అదేవిధంగా అతి త్వరలో ఎన్ టి రాజాపురం గ్రామానికి పూర్తిస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాల అందించేందుకు ఇప్పటికే శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో కలెక్టర్ కృత్తికా శుక్లాకు విన్నవించడం జరిగిందని, ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు తప్పనిసరిగా వస్తాయని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గ్రామంలో సచివాలయ సిబ్బంది, అధికారులు పూర్తిగా సహాయ సహకారాలు అందించడంతో ఈరోజు అతి తక్కువ సంఖ్యలో 170 మందికి క్యాస్ట్ ఇన్కమ్ కవులు కార్డు తదితర పత్రాలను అందించడం జరిగిందన్నారు. కె గోపాలపురం గ్రామంలో ఎస్టి సర్టిఫికెట్లు ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని, గ్రామం పుట్టినప్పుడు నుంచి ఉన్నవారికి గతంలో క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇచ్చారని, ఇటీవల కాలంలో ఇవ్వడంలో మరింత జాప్యం జరగడం



తో ఆ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. దాని విషయంలో కలెక్టర్‌కు, శాసనసభ్యులకు చెప్పడం జరిగిందని, వాటిని వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తహసిల్దార్ కెవివి సత్యనారాయణ ను కోరారు. ఇంకా ఎవరికైనా ఏ విధమైన సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించే దిశగా ఈ ప్రభుత్వంతో పాటు నాయకులు పని చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిక్కిన దేవి దుర్గ గంగాధర్, ఉప సర్పంచ్ పరిమిరాజు, మాజీ ఉపసర్పంచ్ పాలచర్ల సత్యనారాయణ, అవసరాల పార్థసారథి, ఎంపీడీవో వెంకటరామన్, తహసిల్దార్ కేవివి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి తరంగణి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ పోయిందో...



**తాళ్ళపూడి, జులై 14, (ప్రభాతవార్త):** విద్యుత్ సరఫరా ఆగిందో...సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆగిపోయినట్లే. ఈ పరిస్థితి తాళ్ళపూడి చుట్టుపక్కల ప్రాంతాల్లో సెల్ ఫోన్ వినియోగ దార్లు ఎదుర్కొంటున్నారు.ఈ విచిత్ర పరిస్థితిని ముఖ్యంగా బీ.ఎస్.ఎన్.ఎల్ ఫోన్ వినియోగదారులు ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. గతంలో సిగ్నల్స్ రావటం లేదని చాలా మంది జియో కానీ, ఎయిర్టెల్ కానీ అంటూ బి.ఎస్.ఎన్.ఎల్‌ను వదిలి వేరే నెట్ వర్క్‌కి మారేవారు. ఇప్పుడు విచిత్ర మేటంటే బి.ఎస్.ఎన్.ఎల్ తో పాటు జియో, ఇతర నెట్ వర్క్‌లు కూడా తాళ్ళపూడిలో విద్యుత్ సరఫరా ఆటంకం వచ్చినప్పుడల్లా సిగ్నల్స్ ఆగిపోతున్నాయి అని ఆరోపిస్తున్నారు. ఈ ఇబ్బందులు నుండి విముక్తి కలిగించండి అని తాళ్ళపూడి మండల ప్రజలు మొర పెట్టుకుంటున్నారు. ఇబ్బందులు నుండి గట్టెక్కాలంటే కరెంట్ లేకున్నా పని చేసే నెట్‌వర్క్‌ల కోసం వెతుక్కుంటున్నారు. కరెంట్ సరఫరా ఆగిన వెంటనే మాట్లాడుతున్న ఫోన్ కట్ అయిపోతుంది. ఇది కాక సిగ్నల్స్ ఆగిపోయి తిరిగి సరఫరా వచ్చే వరకు సిగ్నల్స్ కోసం ఎదురు చూడాల్సిందే. ఇటీవల కాలంలో ఎక్కువగా ఎదుర్కొంటున్నామని ప్రజలు వెల్లడిస్తున్నారు. గ్రామాల్లో వివిధ నెట్ వర్క్‌లకు సంభందించి ఏర్పాటు చేసిన టవర్స్ బి.ఎస్.ఎన్. ఎల్ సహా ఇదే తరహాలో ఉండటం కేవలం టవర్స్ మెయిన్టెనెన్స్ లేక పోవటం వల్లే అని ఆరోపిస్తున్నారు. సెల్ ఫోన్ నిత్యావసరంగా మారిన నేటి సమాజంలో సెల్ ఫోన్ ఆగితే ఊపిరి ఆగినట్లే అంటున్నారు.

# వాలంటీర్లు.. వైసీపీ వైపే వున్నారా.? వుంటారా.?

(5వ పేజీ తరువాయి)

వుంటోంది వాలంటీర్లకు. అదిప్పుడు, వాలంటీర్లలో ఇంకోసారి అసహనానికి కారణమవుతోంది.'నేనైతే ఐదు వేలు కాదు, ఇంకో ఐదు వేలు వేసి ఇచ్చేవాడిని..' అంటున్నారు జనసేన అధినేత, వాలంటీర్లను ఉద్దేశించి. ఈ మాట వాలంటీర్లకు గట్టిగా ఎక్కేస్తోంది. మరి, వైసీపీ.. వాలంటీర్ల వేతనాన్ని పెంచుతామని ప్రకటిస్తుందా.? ప్రకటించకపోతే కష్టమే. ఎందుకంటే, టీడీపీ కూడా వాలంటీర్ల గౌరవ వేతనం పెంచుతామనే నినదిస్తోంది. ఇలాంటివన్నీ, వాలంటీర్లను పునరాలోచనలో పడేస్తాయ్. వాలంటీర్ వ్యవస్థని వైసీపీ చాలా గట్టిగా నమ్ముతోంది. ఓటర్లతో వైసీపీకి ఓట్లేయించే బాధ్యతనీ వాలంటీర్ల మీదనే పెడుతోంది వైసీపీ.. అనధికారికంగా. సరిగ్గా, ఆ వాలంటీర్ వ్యవస్థ మీదనే దెబ్బ కొట్టారు జనసేనాని. ఏమవుతుందో ముందు ముందు ఈ వ్యవహారం.!

# పెదపూడి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం



**పెదపూడి, జులై 14, (ప్రభాతవార్త):** పెదపూడి మండలం పెదపూడి గ్రామపంచాయతీ -2 పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు టీం-1 సభ్యులైన మండల తహసిల్దార్ టి సుభాష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి విజయ భాస్కర్, విసరణ అధికారి మన్యం శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏఈ తదితరులు పాల్గొని ప్రజలకు వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేశారు.



## త్రిపుల్ ఐటికి మండపం విద్యార్థిని ఎంపిక



**శంఖవరం, జులై 14, (ప్రభాతవార్త):** మండలంలోని మండపం గ్రామంలోని జెడ్పీ హైస్కూలులో పదవ తరగతి ఉత్తీర్ణురాలైన చాగంటి శ్రీరామ తులసి శ్రీకాకుళం త్రిపుల్ ఐటికి ఎంపిక య్యింది. మండపం గ్రామ సమీపాన గల కొండ గౌరంపేట గ్రామానికి చెందిన గిరిజన బాలిక శ్రీరామ తులసి త్రిపుల్ ఐటికి ఎంపిక కావడంతో స్థానిక వైసిపి నేత పోలం వెంకట రత్నం, సర్పంచ్ కూనిశెట్టి మాణిక్యం, ఉపాధ్యాయులు, గ్రామ స్తులు అభినందించి, ఉన్నత చదువుల్లో మరింతగా రాణించి, మండపం గ్రామానికి కీర్తి, ప్రతిష్ఠ తీసుకు రావాలని ఆకాంక్షిం చారు.

## శాకాంబరీగా దర్శనమిచ్చిన విజయ కనకదుర్గ

### భక్తులతో కిటకిటలాడిన ఆలయం... అమ్మవారికి బోనాలు సమర్పణ





**శంఖవరం, జులై 14, (ప్రభాతవార్త):** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న విజయ కనకదుర్గ అమ్మవారు శాకంబరీగా భక్తులకు దర్శనం ఇచ్చారు ఆషాడ మాసం పురస్కరించుకొని అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు పండ్లుతో సుందరంగా అలంకరించడంతో అమ్మ వారు దేదీప్య మానంగా వెలుగొంది భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా శుక్రవారం కలిసి రావడంతో భారీ ఎత్తున కుంకుమ పూజలు నిర్వహించారు ముందుగా ఆలయ పూజారి ద్వివేదుల నాని, జగన్నాధ శర్మ ఆలయంలో అష్టోత్తరంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు గౌతు అర్జుబాబు ఓరుగంటి సత్యం వెలగా బుల్లి పాపారావు తోపాటుపలువురు అమ్మవారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా 108 సుహాసిని స్త్రీలతో బోనాలను సమర్పించారు ముందుగా మేళతాళాల మధ్య గ్రామపురవీధుల్లో అమ్మవారి నామస్మరం చేసుకుంటూ ఊరేగింపు గావించారు అనంతరం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు భక్తులు గ్రామస్తులు తెచ్చిన 108 రకాల స్వీట్లు ప్రసా దాలను అమ్మవారికి నైవేద్యంగా సమ ర్పించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదానం గావించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుండి మహిళలు భక్తులు భారీ సంఖ్యలు తరలివచ్చి అమ్మవారి దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశలంక నారా యణరావు జీలకర్ర నాగు ఏక వీరబాబు ఓరుగంటి బుజ్జి పైయ్యిల చక్రం వెంకటేశ్వరరావు సాధనల లక్ష్మి బాబు మారెళ్ళ అబ్బుజ్జున్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకే 'జగనన్న సురక్ష'.



**శంఖవరం, జులై 14, (ప్రభాతవార్త):** సంక్షేమ పథకాలు అందు కునేందుకు అర్హులై ఉండి, పథకాలు అందని వారిని గుర్తిం చేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సర్పంచ్ మాణిక్యం అన్నారు. మండలంలోని మండపం గ్రామ సచివా లయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అనే మాటను సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెరవేరుస్తు న్నారన్నారు. పథకాలు అందుకోలేని వారిని గుర్తించి వారికీ పథకాలు వర్తింపజేసేందుకే తాజాగా జగనన్న సురక్ష అమలు చేస్తున్నామన్నారు. గతంలో ధ్రువపత్రాల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగేవారని, ఇప్పుడా పరిస్థితి లేదని, ప్రభుత్వమే ఇంటింటికీ అధికారులను, వలంటీర్లను పంపించి కుటుంబంలో ఏ సర్టిఫికెట్ కావాలో వెంటనే అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో శివరామకృష్ణయ్య డిప్యూటీ తాసిల్దారు శ్రీనివాస్ పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## సమస్యలే లేవన్న అధికారులు... సమస్యలు పరిష్కరించాలంటూ స్థానికులు



**అమలాపురం రూరల్, జూలై 14, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం రోళ్లపాలెం గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మట్ట వైదేహి రామారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు రోళ్లపాలెం గ్రామంలో సమస్యలే లేవంటూ మైక్ లో ప్రసంగించారు. కానీ తమ గ్రామంలోని సమస్యలు పరిష్కరిం చాలంటూ పలువురు బాధితులు అధికారుల ఎదుట గగ్గోలు పెట్టారు. అరుంధతి నగర్ లో మంచినీటి సమస్యతో సతమత మవుతున్న పంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అధికారులకు ఫిర్యాదులు చేశారు. అలాగే ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చినా ఇంతవరకు స్థలాలే చూపించలేదంటూ కళ్యాణం లక్ష్మి, కళ్యాణం ఏసుతోపాటు పలువురు జగనన్న సురక్షలో ఫిర్యాదు చేశారు. తమకిచ్చిన ఇళ్ల పట్టాల స్థలాలు చూపిస్తే ఇళ్లు నిర్మించు కుంటామంటూ విన్నవించుకున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని తమ కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలంటూ పలువురు బుడగ జంగాల నాయకులు సురక్షలో ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యపై క్లారిటీ ఇవ్వాల్సిన రెవెన్యూ శాఖ ఆర్ఐ తమకెందుకులే అన్నట్లుగా ఆయన పనిలో నిమగ్నమ య్యారు. జగనన్న సురక్షకు హాజరైన జనం ఎదుటే గ్రామంలో సమస్యలు లేవంటూ అధికారులు మాట్లాడినప్పటికీ అదే జనంలో నుండి పలువురు బాధితులు ముందుకు వచ్చి సమస్యలు పరిష్కారం కోసం అధికారులు చుట్టూ గుమ్మిగూడారు. దాంతో అధికారుల మాటలకు.. సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన జనం మాటలకు పొంతన కనిపించలేదు. దాంతో అధికారులు మేల్కొన్నారు. పథకా ల్లో సమస్యలు లేవంటూ చెప్పామని అధికారులు చెప్పుకొస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చొల్లంగి సుబ్రామ్, సంసాని శ్రీరామ రెడ్డి, పాటి వివి శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి ధనలక్ష్మి, వీఆర్వో వాసు తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాసాల పెంపకం వినియోగంపై అవగాహన సదస్సు

**అమలాపురం, జులై 14, (ప్రభాతవార్త):** నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ సౌజన్యంతో పశుగ్రాస వారోత్సవాలలో భాగంగా అమలాపురం లో రైతులకు వివిధ రకాల పశుగ్రాసాల ఎంపిక పోషణ, విధానా లపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ స్థానిక కార్యాలయం వద్ద జిల్లాలోని పలువురు రైతులకు జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కన్నీడి మూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో వివరించారు. పశుసంవర్ధక శాఖసహాయ సంచాలకులు డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎల్.విజయా రెడ్డిలు పాడి పరిశ్రమలు, పశుగ్రాసాల పాత్ర గురించి రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడికి ఆధారం పచ్చి మేతని పశుపోషణ లాభసాటిగా ఉండాలంటే పశుగ్రాసాల సాగు ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పారు. పాడి పరిశ్రమ యాజమాన్యంలో 70శాతం ఖర్చు పోషణకి అవుతుందని కావున ఎంపిక చేసిన పశుగ్రాసాలు పెంచుకొని సరైన యాజమాన్య పద్ధతులను పాటించినట్లయితే పాడి పరిశ్రమలో ఖర్చులు తగ్గి అధిక లాభాలు పొందవచ్చన్నారు. నీటి వసతి గల ఒక ఎకరం భూమిలో మంచి నాణ్యత గల సూపర్ నేపియర్, గిని సిఓ-3, సిఓ-4 వంటి పశుగ్రాసాలు పెంచినట్లయితే 5 నుండి 6పశు వులకు సరిపోతుందని తెలిపారు. ఎకరం భూమిలో పశుగ్రాసాలు పెంచి నట్లయితే సుమారు 30 నుంచి 35 వేల రూపాయలు ఆదాయం వస్తుందని, అదే వాణిజ్య పంటలు అయితే 15వేలు వస్తుందన్నారు. వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయంతో పాటు పశుపోషణ గావించినట్లయితే వ్యవసాయంలో నష్టం వచ్చినా పాడి పరిశ్రమ ఆదాయం వస్తుందన్నారు. ప్రభుత్వం 75 శాతం రాయితీపై పశుగ్రాస విత్తనాలు, జొన్న, మొక్కజొన్న, అలసందలు అందజేస్తున్నారని తెలిపారు. అవి రైతులు దగ్గరలోని



రైతు భరోసా కేంద్రాల ద్వారా పొందవచ్చుని తెలిపారు. ఆ విధంగా సమీకృత దాన (దానామృతం)ను రాయితీపై టన్ను రూ6500లకు వస్తుందని తెలిపారు. తదుపరి రైతులకు ఏరియా పశు వైద్యశాల వద్దనున్న పశుగ్రాస క్షేత్రం వద్ద వివిధ రకాల పశుగ్రాసాలు వారికి చూపించి వాటి గురించి తెలియజేశారు. సూపర్ నేపియర్, గిన్ని గడ్డి,కనుమ గడ్డి, రెడ్ నేపియర్, గినిజూరీ, గినీమోనీ, చెంగల్ గడ్డి, బొబ్బర గడ్డి వంటి రకాల గురించి అవగాహన కల్పించారు. పాడి పరిశ్రమలో ఒడిదుడుకులు లేకుండా ఉండాలంటే కాయ జాతి పశుగ్రాసాలైన అలసంద, జనుము, పెసర, మరియు పిల్లి పెసర వంటి వాటిని ఎండు మేతగా తయారు చేసుకుని నిలువ చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ధాన్యపు జాతి మొక్కలైన మొక్కజొన్న, హైబ్రిడ్ నేపియర్ వంటి పశుగ్రాసాలను పాతర గట్టిగా మార్చుకొని పశుగ్రాసాల కొరత సమయంలో వాడుకోవచ్చు అని తెలిపారు. వీటిని తయారు చేసే విధానం గురించి తెలిపారు. అదేవిధంగా యూరియా ట్రీటెడ్ ఎండు గడ్డి తయారు చేసుకొనే విధానము గురించి రైతులకు తెలియజేశారు. రైతుల సందేహాల నివృత్తి చేసి తగు సూచనలను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ సాహిత్య బుక్కా, డాక్టర్ కావ్య సిబ్బంది వి శ్రీనివాసరావు, బి వినోద్ రైతులు గడ్డం రమణ, వై బుచ్చిరాజు, తేత పల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలందరికీ సక్రమంగా అందే విధంగా అధికారులు కృషి చేయాలి : ఎంపీ వంగా గీత




**కాకినాడ కలెక్టరేట్, జులై 14, (ప్రభాతవార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలౌతున్న ఆరోగ్య, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు సమగ్రంగా అందేలా ప్రజాప్రతినిధులు, అధికా రులు సమన్వయంతో కృషి చేయాలని కాకినాడ పార్లమెంట్ సభ్యు లు వంగా గీత కోరారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కాకినాడ జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో అమలు జరుగుతున్న తీరు, ప్రగతిని కమిటి సమీక్షించింది. తొలుత చేపట్టిన వైద్య, ఆరోగ్య రంగ సమీక్షలో ఎంపీ మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్య సేవలు, సురక్షిత మాతృత్వం, మాతా శిశు మరణాలను తగ్గించే లక్ష్యాలుగా అమలౌతున్న జాతీయ ఆరోగ్య మిషన్, ఫ్యామిలీ డాక్టర్ పథకాలను అధికారులు అంకితభావనతో అమలు చేయాలని కోరారు. తద్వారా ఆరోగ్యవంతమైన మానవ సంపదను దేశానికి అందించాలన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా జిల్లాలోన్ని అన్ని ఆవాసాల్లో ఇంటింటికి కుళాయిల ద్వారా సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు పనులు మరింత ముమ్మరంగా నిర్వహించాలన్నారు. పౌష్టికాహార కార్యక్ర మాల ద్వారా మహిళలు, శిశువుల్లో రక్తహీనత నివారణపై ప్రత్యేక కృషిని కేంద్రీకరించాలని ఎంపి కోరారు. ఈ అంశంలో అదనపు నిధులు కల్పించి మిగిలిన రాష్ట్రాల కంటే మెరుగైన మెనూ మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామ్ కౌసల్ యోజనా ద్వారా మహిళలు ఆర్థిక శక్తులుగాను, వ్యాపార వేత్తలుగాను ఎదిగేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎంపిలాడ్స్ నిధులతో జిల్లాలో మంజూరు చేసిన వివిధ నిర్మాణ, అభివృద్ధి పనులను రానున్న రెండు నెలల్లో పూర్తి చేసి యూసీలు సమర్పించాలని ఎంపీ కోరారు. జిల్లాలో దాదాపు 30 కోట్ల నిధులతో ఆసుపత్రి భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని, వీటిని నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. అలాగే 6 కోట్ల నిధులతో కాకినాడ జిజిహెచ్ ద్వారా మరింత మెరుగైన సేవలను కల్పించడం జరుగుతోందన్నారు. ప్రజా సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతగా చేపట్టిన అన్ని కార్యక్రమా లను అధికారులు సమర్థవంతంగా అమలు చేసి, లక్షిత ప్రయోజ నాలు ప్రజలకు సమగ్రంగా చేరేలా చూడాలని ఎంపి కోరారు. ప్రస్తుత వానా కాలంలో ప్రబలే వ్యాదులను సమర్థవంతంగా నిర్వ హించే కార్యాచరణ క్రింద జిల్లాలో చేపట్టిన ఫీవర్ సర్వే, డెంగ్యూ సర్వే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా వైద్య,ఆరోగ్య అధికారులను ఆదేశించారు. అన్ని పిహెచ్సీలలో వైద్యాధికారులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేసామని, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే అన్ని పిహెచ్సిలు, సిహెచ్సిలలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీల సమావేశాల నిర్వహణ ప్రతి నెలా నిర్థిష్ట తేదీని నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జగ్గంపేటలో ఖాళీగా ఉన్న స్త్రీ శక్తి భవన్‌లో డిఆర్డిఏ ద్వారా మహిళల కొరకు వృత్తి శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జగ్గంపేట ఎంఎల్ఏ జ్యోతుల చంటిబాబు కోరారు. హెచ్.డి.ఎస్ సమావేశాలలో పౌష్టికా హార పథకాల అమలు సమీక్షించేందుకు ఐసిడిఎస్ సూపర్ వైజర్లు విధిగా హాజరైయ్యేట్లు చూడాలని సూచించారు. ఏజెన్సీ, అప్ లాండ్ మండలాల పిహెచ్సిలలో గర్భిణులకు చేరువలో ప్రసూతి సేవలు అందేలా చూడాలని, అన్ని పి హెచ్ సిలలో ప్రతి నెలా ఆసుపత్రి అభివృద్ధి సొసైటీల కమిటీలు క్రమం తప్పక నిర్వహించి, మెరుగైన ఆరోగ్య సేవలు, వసతలు కల్పంచాలని పలువురు ఎంపిపిలు కోరారు. గండేపల్లి పిహెచ్సికు సరఫరా చేసిన నూతన జనరేటర్ ఇన్ స్టలేషన్, విరవ, మల్లాం పిహెచ్సిలలో సిబ్బంది నియామకం, పెదమల్లాపురం పిహెచ్సిలో ప్రసూతి సదుపాయాల కల్పన, శిథి లావస్థలో ఉన్న పిహెచ్సి భవనాల తొలగింపు, వాటి స్థానే క్రొత్త వాటి నిర్మాణం తదితర అంశాలను సభ్యులు జిల్లా కలెక్టరును కోరారు. సభ్యులు సూచించిన అంశాలపై సత్వర చర్యలు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పి చైర్మన్ విపర్తి వేణుగోపాలరావు, సిఈఓ ఎ.రమణారెడ్డి, డ్వామా పిడి వెంకటలక్ష్మి, డిఎంహెచ్ఓ డా.రమేష్, డిసిహెచ్ఎస్ డా.విష్ణువర్ధని, డిఆర్డిఏ పిడి శ్రీరమణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ యం.శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు పాల్గొ న్నారు.

## రూ.11 కోట్ల వ్యయంతో 4 బీటీ రోడ్డు మంజూరు

### -వివిధ గ్రామాలను కలుపుతూ 34 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం : హెూంమంత్రి తానేటి వనిత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 14, (ప్రభాతవార్త):** కొవ్వూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలను కలుపుతూ సుమారు 34 కిలో మీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి దాదాపు 11 కోట్ల రూపాయల వ్యయంతో 4 బీటీ రోడ్లు మంజూరు అయినట్లు రాష్ట్ర హెూంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. శుక్రవారం సాయంత్రం కొవ్వూరు క్యాంపు కార్యాలయంలో హెూంమంత్రి మీడియా ప్రతినిధులకు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అందించడంతో పాటు అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తోందని తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గంలో మార్టేరు నుండి ప్రక్కిలంక రోడ్డును ధర్మవరం, మలకలపల్లి, పెద్దేవం, బల్లిపాడు, వేగేశ్వరపురం, తాళ్లపూడి మీదుగా 9.97 కి.మీ. బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 4 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఊనగట్ల నుండి బ్రాహ్మణ గూడెం వరకు కలవలపల్లి మీదుగా 8.35 కి.మీ. బీటీ రోడ్డు నిర్మాణానికి మరో 2.8 కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు. అలాగే చాగల్లు నుండి చిక్కాలపాలెం రోడ్డు అమ్మికుంట మీదుగా 6.90 కి.మీ. బీటీ రోడ్డు శాంక్షన్ అయ్యిందన్నారు. ఈ నిర్మాణం కోసం 1.8 కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు. చిట్యాల నుండి కుమారదేవం వరకు మొత్తం 11.60 కి.మీ. మేర బీటీ రోడ్డు కోసం 3 కోట్ల రూపాయలు మంజూరైనట్లు ఆమె తెలిపారు. ఈ నిర్మాణంలో తిరుగుడుమెట్ట, పెద్దేవం, రావూరు పాడు మీదుగా కుమారదేవం వరకూ 8.6 కి.మీ. మేర బీటీ రోడ్డు కొవ్వూరు నియోజకవర్గంలో నిర్మాణం జరుగుతుందని హెూంమంత్రి తానేటి వనిత వివరించారు.

## సంపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 5 ట్రిపుల్ ఐటీ సీట్లు

**పెదపూడి, జులై 14, (ప్రభాతవార్త):** సంపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 5 ట్రిపుల్ ఐటీ సీట్లు 2022-23 విద్యా సంవ త్సరంలో పదవ తరగతి పరీక్షల్లో 71 మందికి గాను 68 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో 21 మందికి 500కు పైగా మార్కులు సాధించారు. సాధించిన సంపర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం ప్రకటించిన ట్రిపుల్ ఐటీ సీట్లలో ఐదుగురు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించారు.ఇద్దరు నూజివీడు, ఇద్దరు ఒంగోలు, ఒకరు శ్రీకాకుళం క్యాంపస్‌లో ప్రవేశం పొందారు. సీట్లు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యా యులను గ్రామ సర్పంచ్ అద్దంకి మాచరమ్మ జగ్గారావు, వైఎస్ ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, సంపర ఎంపిటిసి వై శ్రీరామచంద్రమూర్తి, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సలాది విమల శ్రీనివాస్, తదితరులు అభినందించారు.

## జగనన్నకు చెబుదాం ద్వారా అర్జీలు పరిష్కారం : జిల్లా కలెక్టర్ మాధవీలత

**రాజమహేంద్రవరం రూరల్, జులై 14, (ప్రభాతవార్త):** జగనన్నకు చెబుదాం ద్వారా అందుతున్న అర్జీల పరిష్కారం కోసం హేతు బద్ధంతో కూడి చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా కే.మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యస్ జవహర్ రెడ్డి విజయవాడ సి ఎస్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్లతో ప్రాధాన్యతా భవనాల పురోగతి, ఒక జిల్లాపై చర్చ - ఒక ఉత్పత్తి, ఆడుదాం ఆంధ్ర, ఆరోగ్యం మరియు స్త్రీ శిశుసంక్షేమం- ప్రభుత్వ పథకాలు మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యం సూచికలపై దృష్టి సారించడం, పాఠశాల విద్య, జగనన్నకు చెబుదాంపై విసి నిర్వహించారు. కలెక్టర్ మాధవీలత, జేసీ తేజ్ భరత్, ఇతర అధికారులు కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీ లత జిల్లా ప్రగతి వివరాలు తెలియచేస్తూ, జిల్లాలో జేకేసి ద్వారా మే 9 నుంచి మొత్తం 3,755 అర్జీలు రాగా ఇప్పటి వరకూ 2832 పరిష్కారం చేసినట్లు తెలిపారు. మిగిలినవి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**వైద్య ఆరోగ్య.. స్త్రీ శిశు సంక్షేమం పై :**

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా గత 15 రోజుల్లో 17,059 మందికి జిల్లాలో వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో, పీహెచ్సి, సిహెచ్సి లలో ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సేవలు అందించే సామర్థ్యం పెంచుకోవా లని, ఇందుకోసం క్షేత్ర స్థాయి వైద్య అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్య శాఖపై బడి బయట పిల్లలను గుర్తించి స్కూల్సలో నూరుశాతం చేర్చేలా జిల్లా వ్యాప్తంగా 9,526 మంది వాలంటీర్స్ ద్వారా 7299 మందిచే డేటా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి బుధవారం స్కూల్ లో చేర్పికలకు అనుగుణంగా అవగాహన కల్పిస్తున్నట్లు మాధవీలత తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, పిఆర్ ఎస్ఈ ఏబివి ప్రసాద్, డిఈవో ఎస్. అబ్రహం, మైక్రో ఇరిగేషన్ అధికారి కె . స్వాతి, స్పోర్ట్స్ అధికారి శేషగిరి, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps




**BIG SAVINGS**

**ALTO K10 ₹66 100*  S-PRESSO ₹71 100*  WAGONR ₹66 000*  CELERIO ₹59 100***

ALTO K10 S-PRESSO WAGONR CELERIO

*E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.*

*Black glass on the vehicle is due to lighting effect.*

**MARUTI SUZUKI AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Applicable Terms and conditions available at Maruti Suzuki Arena authorized dealer. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31st July 2023 or till stocks last. Offers applicable on selected models and selected cities. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purpose only. Offers shown above include Consumer Offer and Exchange Bonus. Prices mentioned are tentative and might vary basis applicable offers and registration cost. ^All loans and schemes are at the sole discretion of the Finance Partner.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.